విశాఖపట్నం
సోమవారం 24 ఆగస్టు 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 212 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool




ఒడిశా తీరంలో మునిగిపోయిన

## కార్గో షిప్..

22 మంది సిబ్బంది గల్లంతు

2

## ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన 5.56 లక్షల మంది విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలపై కూటమిది అబద్ధాల ప్రచారం : జగన్

కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం జగన్ తీవ్ర విమర్శలు

యూడైస్ గణాంకాలతో ప్రభుత్వ వాదనలు అబద్ధమని ఆరోపణ

ప్రభుత్వ పాఠశాలల్లో 5.56 లక్షల మంది విద్యార్థులు తగ్గారని వెల్లడి

ప్రైవేటుకు మేలు చేసేందుకే ప్రభుత్వ విద్యను బలహీనపరుస్తున్నారని విమర్శ

తమ హయాంలో నాడు-నేడు, ట్యాబ్‌లతో విద్యారంగాన్ని మార్చామని వెల్లడి

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:



ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాల విద్యా రంగంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు భారీగా తగ్గిపోతున్నారని, కూటమి ప్రభుత్వం మాత్రం అబద్ధపు ప్రచారాలు చేసుకుంటోందని విమర్శించారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడైస్ ప్లస్ గణాంకాలను ఉటంకిస్తూ సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

..మిగతా 2లో

# లిక్కర్ కేసులో మాజీ మంత్రి కారుమూరి అరెస్ట్

హైదరాబాద్ కొండాపూర్‌లో అదుపులోకి తీసుకున్న ఈడీ అధికారులు

ఇప్పటికే కారుమూరి కుమారుడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేసిన దర్యాప్తు సంస్థ

రూ.195 కోట్లకు పైగా ఖజానాకు నష్టం జరిగిందని ప్రధాన ఆరోపణ

ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో తప్పని అరెస్ట్





ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆదివారం అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్ట్ కాగా, తాజాగా కారుమూరి అరెస్ట్‌తో దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఇటీవల కారుమూరి నాగేశ్వరరావు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. జూలై 29న ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ స్కామ్ విలువ రూ.350 కోట్లకు పైగా ఉందని వ్యాఖ్యానిస్తూ, కస్టోడియల్ విచారణ అవసరమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఈడీ అధికారులు కారుమూరిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!



కేంద్రం హామీలపై సీజేపీ కీలక భేటీ-

కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సోమవారం సీజేపీ సమీక్ష

ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదని ఆరోపణ

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ, కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామని, తమ విశ్వాసాన్ని బలహీనతగా

..మిగతా 2లో

## అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలకునే వారు భారత్‌కు రావాలి

ప్రధాని మోదీ పిలుపు

నేషనల్ స్పేస్ డే సందర్భంగా

స్పేస్ స్టార్టప్ సీఈఓలతో ప్రధాని భేటీ

2





## బంగ్లాదేశ్‌లో ఘోరం..

హిందూ టీచర్ ఫ్యామిలీ దారుణ హత్య

బంగ్లాదేశ్‌లో రిటైర్డ్ హిందూ టీచర్ కుటుంబం అనుమానాస్పద మృతి

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

బంగ్లాదేశ్ లో దారుణం చోటుచేసుకుంది. విశ్రాంత హిందూ టీచర్ కుటుంబం హత్యకు గురైంది. తన ఇంటిపై డ్రగ్స్ తీసుకుంటుండడాన్ని ప్రశ్నించినందుకు దుండగులు అతన్ని చంపారు. ఈ సంఘటన రంగ్‌పుర్‌లో చోటుచేసుకుంది.పోలీస్ కమిషనర్ మహ్మద్ అబ్దుల్ వివరాలు వెల్లడించారు. గణపతి చక్రవర్తి (65) కొన్నేళ్ల క్రితం ప్రభుత్వ టీచర్‌గా రిటైర్డ్ అయి హోమియోపతి వైద్యాన్ని ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాలుగేళ్ల క్రితం రంగ్‌పుర్‌లో కొత్త ఇంటిని నిర్మించుకుని భార్య ప్రీతిలత (50), కుమార్తె అగామీ (23), కుమారుడు ప్రియమ్ (12)తో కలిసి ఉంటున్నారు. చక్రవర్తి భార్య ప్రీతిలతకు ఆమె సోదరి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. మిగతా

..మిగతా 2లో

## డీఎస్సీ, ఏపీపీఎస్సీలపై సీబీఐ విచారణకు సిద్ధమా?

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు సవాల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీ

అన్ని స్థానాల్లోనూ వైయస్సార్సీపీ పోటీ గుడివాడ అమర్నాథ్



విశాఖపట్నం, (ప్రత్యేక ప్రతినిధి జయ జయహే) :

కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షల్లో భారీగా అవకతవకలు, కుంభకోణం జరిగాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా

..మిగతా 3లో

## తీవ్రవాదానికి పాక్ బహిరంగ మద్దతు

2

ఇండియా ధ్వంసం చేసిన జైషే మహ్మద్ కాంప్లెక్స్ నిర్మించిన పాక్



## యుద్ధం వేళ ఎన్నికల నిర్వహణ ప్రమాదకరం

2

దేశాన్నే విచ్ఛినం చేస్తుంది: జెలెన్‌స్కీ

రష్యాతో యుద్ధం వేళ ఉక్రెయిన్‌లో రాజకీయ కలకలం

దేశంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించిన రక్షణ శాఖ మాజీ మంత్రి ఫెదోరోవ్

అలా చేస్తే దేశం విచ్ఛన్నం అవుతుందని జెలెన్‌స్కీ కీలక వ్యాఖ్యలు



# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!

**మొదటి పేజీ తరువాయి...**

భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలను పరిశీలిస్తామని, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది.



**ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టులో విచారణ**

ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమగ్ర జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరినట్లు సీజేపీ తెలిపింది. తమ ప్రకారం, సుప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు కోరిందని, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను వినియోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని తెలిపింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది.

**'యువతను మోసం చేస్తున్నారా?'**

సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్లు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్లు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది.

**నీట్ బాధిత కుటుంబాలకు పరిహారం**

సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్ యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం హామీ ఇచ్చిందని చెబుతోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది. ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు సుప్రీకంకోర్టు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది.

## ఒడిశా తీరంలో మునిగిపోయిన కార్గో షిప్..

### 22 మంది సిబ్బంది గల్లంతు

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

ఒడిశా తీరంలో పనామాకు చెందిన కార్గో నౌక మునిగిపోయింది. ఈ ఘటనలో నౌకలోని 22 మంది సిబ్బంది గల్లంతయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి. పనామాకు చెందిన కార్గో నౌక సింగపూర్ వెళ్తుండగా, ఒడిశా తీరంలో, బంగాళాఖాతంలో ప్రమాదవశాత్తు మునిగిపోయింది.

ఒడిశా తీరంలోని పారదీప్‌నకు 240 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో నౌకలోని 22 మంది గల్లంతయ్యారు. ఘటనపై సమాచారం అందుకున్న ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్ సిబ్బంది వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. నౌకకు చెందిన ఇద్దరిని రక్షించారు. గల్లంతైన 22 మంది కోసం గాలిస్తున్నారు. ఈ ప్రమాదంపై ఇండియన్ కోస్ట్ గార్డ్ స్పందించింది. పనామాకు చెందిన ఎంవీ ఓషన్ విన్నర్ అనే నౌకతో సంబంధాలు తెగిపోయినట్లు సమాచారం అందిందన్నారు. నౌకలో 20 మంది చైనా వాసులు, ముగ్గురు మయన్మార్ పౌరులు, ఒక బంగ్లాదేశ్ పౌరుడు ఉన్నారు.

ఒడిశా నుంచి ఈ నౌక ఐరన్ ఓర్ లోడ్‌తో శుక్రవారం సింగపూర్ బయల్దేరింది. నౌక మునిగిపోవడానికి కొద్దిసేపు ముందు సంబంధాలు తెగిపోయాయి. ప్రస్తుతం ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్ సంయుక్తంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ప్రమాదం నేపథ్యంలో ఇదే మార్గంలో ప్రయాణిస్తున్న ఇతర నౌకల్ని అలర్ట్ చేశారు. అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## తీవ్రవాదానికి పాక్ బహిరంగ మద్దతు

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

తీవ్రవాదానికి, పాకిస్తాన్‌కు ఎంతటి విడదీయరాని బంధం ఉందో చెప్పేందుకు ఈ ఘటన మరో ఉదాహరణ. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత సైన్యం కూల్చేసిన ఉగ్రవాద సంస్థ కాంప్లెక్స్‌ను పాక్ ప్రభుత్వం తిరిగి నిర్మించి ఇచ్చింది. అది కూడా జైషే మొహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన బిల్డింగ్‌ను నిర్మించింది. ఈ అంశానికి సంబంధించిన వివరాల ప్రకారం గత ఏడాది ఇండియాలోని పహల్గాంపై కాశ్మీర్ ఉగ్రవాదులు దాడి జరిపిన సంగతి తెలిసిందే. దీనికి బదులుగా పాక్‌పై ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీని ద్వారా పాక్ సరిహద్దుల్లో ఉన్న అనేక ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం దాడి చేసి, అంతం చేసింది. ఈ దాడిలో పాకిస్తాన్ సరిహద్దులోని అనేక ఉగ్రవాద శిబిరాలు అంతమయ్యాయి. పలువురు ఉగ్రవాదులు మరణించారు. భారీ ఆస్తినష్టం జరిగింది. ఇందులో జైషే మొహమ్మద్ సంస్థకు చెందిన మార్కాజ్ సుభానుల్లా కాంప్లెక్స్ కూడా ఉంది. ఇది పంజాబ్‌లోని బహవల్‌పూర్‌లో ఉంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియా జరిపిన దాడిలో ఈ బిల్డింగ్ చాలా వరకు ధ్వంసమైంది. నిరుపయోగంగా మారింది. అయితే, ఇది జరిగిన 15 నెలల్లోపే ఈ బిల్డింగును పాక్ ప్రభుత్వం తిరిగి నిర్మించి ఇచ్చింది. ఈ దాడి వల్ల కలిగిన నష్టాన్ని పాక్ ప్రభుత్వమే భరించింది. జైషే మొహమ్మద్ సంస్థకు రూ.25 కోట్ల పాక్ డబ్బులు చెల్లించింది. అందులో రూ.11 కోట్ల పాక్ డబ్బు ఈ కాంప్లెక్స్ నిర్మాణం కోసమే చెల్లించింది. ఇందులో మదర్సా ఉంటుంది. జైషే సంస్థ ఉగ్రవాదులకు ఇక్కడే శిక్షణ కూడా ఇస్తారు. తీవ్రవాదులకు పాక్ ప్రభుత్వం మద్దతు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఉగ్రవాదులకు జరిగిన నష్టాన్ని పాక్ ప్రభుత్వం భరించింది. ఉగ్రవాదుల కోసం అనేక నిర్మాణాల్ని పాక్ చేపట్టింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన 5.56 లక్షల మంది విద్యార్థులు

**మొదటి పేజీ తరువాయి...**



ప్రైవేటు పాఠశాలల నుంచి 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని ప్రచారం చేసుకోవడంపై జగన్ మండిపడ్డారు. ఇది వాస్తవమైతే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలి కదా? అని ప్రశ్నించారు. కానీ, యూడైస్ గణాంకాల ప్రకారం 2023–24 విద్యా సంవత్సరంతో పోలిస్తే, 2025–26 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 40,50,116 నుంచి 34,93,450కి పడిపోయిందని, అంటే ఏకంగా 5,56,666 మంది విద్యార్థులు తగ్గిపోయారని జగన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 45,53,380 నుంచి 48,40,296కు పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య కూడా 45 వేల నుంచి 44,222కు తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీకి నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలతో ఉన్న సంబంధాల కారణంగానే, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా బలహీనపరుస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. తద్వారా ప్రైవేటు సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం బాటలు వేస్తోందని అనుమానం వ్యక్తం చేశారు.తమ హయాంలో విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామని జగన్ గుర్తుచేశారు. 'మనబడి నాడు–నేడు' కింద రూ.8,524 కోట్లతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని, విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేశామని వివరించారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రోత్సహిస్తూ టోఫెల్ వంటి అంతర్జాతీయ స్థాయి శిక్షణకు సైతం శ్రీకారం చుట్టామని తెలిపారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యారంగం తిరోగమనంలో పయనిస్తుండటం ఆందోళనకరమని జగన్ అన్నారు. ప్రభుత్వ ప్రచారంలోని డొల్లతనాన్ని ఈ లెక్కలే బయటపె డుతున్నాయని ఆయన పేర్కొన్నారు.




## యుద్ధం వేళ ఎన్నికల నిర్వహణ ప్రమాదకరం

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

రష్యాతో యుద్ధం కొనసాగుతున్న తరుణంలో దేశంలో ఎన్నికలు నిర్వహించడం అత్యంత ప్రమాదకరం అని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం మార్షల్ లా (సైనిక చట్టం) అమల్లో ఉన్నందున ఎన్నికల్ని నిలిపివేసినట్లు గుర్తుచేసిన ఆయన, ఈ క్లిష్ట సమయంలో ఓటింగ్ నిర్వహిస్తే దేశం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల ఆయన పదవి నుంచి తొలగించిన రక్షణ శాఖ మాజీ మంత్రి మైఖైలో ఫెదోరోవ్ దేశంలో ఎన్నికలు జరపాలంటూ అనూహ్యంగా ప్రతిపాదించిన నేపథ్యంలో జెలెన్స్కీ దీనిపై స్పందించారు. శనివారం ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాల్ని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే దేశంలో రాజకీయ విభజనలు మరింత పెరిగి, ఉక్రెయిన్‌ను మరింత బలహీనపరుస్తాయని అన్నారు. యుద్ధం వేళ ఎన్నికల నిర్వహణతో దేశమే విడిపోయే ప్రమాదం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఆగస్ట్ 22న జర్నలిస్టులతో దాదాపు 2 గంటల పాటు నిర్వహించిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

యుద్ధం సమయంలో దేశంలో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌కు ప్రజల్లో కూడా పెద్దగా మద్దతు లేదని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. తాత్కాలికంగా ఎన్నికలు నిలిపివేస్తూ జెలెన్స్కీ తీసుకున్న నిర్ణయానికే ఓటేస్తున్నారు. ఒక సర్వే ప్రకారం కేవలం 15 శాతం మంది ప్రజలు మాత్రమే యుద్ధం ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నారు. అందుకే ఈ సమయంలో ఎన్నికల దిశగా అడుగులు వేయడం అంటే దేశాన్ని నాశనం చేసుకోవడమే అని జెలెన్స్కీ హెచ్చరించారు.

**ఫెదోరోవ్ తప్పుడు మార్గంలో వెళ్తున్నారు- జెలెన్స్కీ**

ఇక గత నెలలో రక్షణ మంత్రి పదవి నుంచి ఫెదోరోవ్‌ను తొలగించిన తర్వాత దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ వివాదంపై జెలెన్స్కీ తొలిసారిగా బహిరంగంగా మాట్లాడారు. ఆయను ఎందుకు, ఏ పరిస్థితుల్లో ప్రభుత్వం నుంచి తొలగించాల్సి వచ్చిందో వివరించారు. ఉక్రెయిన్ సైన్యాన్ని ఆధునీకరించడంలో, డ్రోన్ పోరాటాల్ని పెంచడంలో ఫెదోరోవ్ కీలక పాత్ర పోషించినప్పటికీ, ఆయన మిలిటరీ కమాండ్‌తో విభేదించారని తెలిపారు. ఫెదోరోవ్ ప్రభుత్వం నుంచి బయటకు వెళ్లిన తర్వాత చేపట్టిన భారీ నిరసనలు, ఎన్నికల పిలుపులు తప్పుడు మార్గంలో వెళ్తున్నాయని విమర్శించారు. ఆయనకు స్పష్టమైన కార్యచరణ ప్రణాళిక లేదని పేర్కొన్నారు.

**స్టార్‌లింక్ వివాదం**

రష్యా భూభాగంలో తమ దాడులకు స్టార్‌లింక్ సేవలను ఉపయోగించేందుకు స్పేస్ ఎక్స్ అంగీకరించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తనకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఎదురైందని జెలెన్స్కీ వెల్లడించారు. ఎలాన్ మస్క్ ఆ వార్తల్ని ఖండించగా, ట్రంప్ ముందు తాను నిందలు పడాల్సి వచ్చిందని తెలిపారు. పదవి నుంచి తొలగించిన తర్వాత ఫెదోరోవ్ ఎన్నికలు జరపాలని డిమాండ్ చేయడం, సైనిక నాయకత్వంపై విమర్శలు చేయడంపైనా జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలర్పించే సైన్యానికి గౌరవం ఇవ్వాలని అన్నారు. ఇంకా ఫెదోరోవ్ ప్రభుత్వంలోనే కొనసాగేందుకు తాను నాలుగు వేర్వేరు ప్రతిపాదనలు చేసినప్పటికీ, ఆయన వాటిని తిరస్కరించారని చెప్పారు.

**క్షిపణుల కొరత- రక్షణ బడ్జెట్ సంక్షోభం**

మరోవైపు రష్యా నుంచి బాలిస్టిక్ క్షిపణి దాడులు రోజురోజుకూ తీవ్రమవుతుండగా, వీటిని ఎదుర్కొనేందుకు మిత్ర దేశాల నుంచి తమకు అందే 'ప్యాట్రియాట్' ఎయిర్ డిఫెన్స్ క్షిపణుల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని జెలెన్స్కీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 2023లో ఉక్రెయిన్‌కు 675 ప్యాట్రియాట్ క్షిపణులు అందగా, 2025లో ఆ సంఖ్య 364 కు తగ్గిందన్నారు. 2026 నాటికి కేవలం 264 క్షిపణులు మాత్రమే అందే అవకాశం ఉందని తెలిపారు. రాబోయే శీతాకాలం తమకు కనీసం మరో 300 క్షిపణులు అవసరమని, వీటిని అమెరికా నుంచి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

అయితే ప్రస్తుతం రక్షణ మంత్రిత్వ శాఖలో 27 బిలియన్ డాలర్ల బడ్జెట్ లోటు ఏర్పడిందని పేర్కొన్నారు. ఇదిలా ఉన్నప్పటికీ ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా ఉక్రెయిన్ దళాలు రష్యాతో పోరాటంలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నాయని జెలెన్స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్నిప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంలో దాదాపు పూర్తి భూభాగాన్ని ఉక్రెయిన్ బలగాలు తిరిగి స్వాధీనం చేసుకున్నాయని జెలెన్స్కీ చెప్పారు. కేవలం 10 చదరపు కిలోమీటర్ల పరిధిలోని 3 చిన్న గ్రామాలు మాత్రమే రష్యా నియంత్రణలో ఉన్నాయన్నారు. 2026 చివరినాటికి రష్యా ఆక్రమించిన తమ మొత్తం భూభాగాన్ని దక్కించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.



## అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలకునే వారు భారత్‌కు రావాలి

**మొదటి పేజీ తరువాయి...**

అంతరిక్ష రంగంలో కెరీర్‌ను నిర్మించాలకునే వారు భారత్‌కు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందుకోసం తమ ప్రభుత్వం విధారనపరమైన మద్దతిస్తుందని తెలిపారు. నేషనల్ స్పేస్ డే సందర్భంగా స్పేస్ స్టార్టప్ సీఈఓలు ప్రధానితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాము చేపట్టనున్న ప్రాజెక్టుల వివరాలను పలువురు సీఈఓలు మోదీకి వివరించారు. అనంతరం మాట్లాడిన ప్రధాని మోదీ, అంతరిక్ష రంగంలోకి ప్రవేశించి ఎంతో ధైర్యాన్ని ప్రదర్శించారని స్పేస్‌స్టార్టప్ సీఈఓలను ప్రశంసించారు. స్పేస్ టెక్నాలజీతో ప్రజా సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని వారికి సూచించారు.

ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మోదీ వెల్లడించారు. అంతరిక్ష రంగంలో పనిచేస్తున్న 20 స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో ప్రధాని మోదీ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తు అవకాశాలు, సాంకేతికత వినియోగంపై చర్చలు జరిపారు. ఈ భేటీకి సంబంధించిన వీడియోను మోదీ తమ ఎక్స్ పోస్టులో పంచుకున్నారు. ఎప్పటిలాగే, భారత్ అంతరిక్ష ప్రయాణంపై స్టార్టప్‌ల అభిప్రాయాలు, ఆశావహ దృక్పథం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**భరోసా కల్పించడమే మా లక్ష్యం**

అంతరిక్ష రంగం వంటి కొత్త విభాగంలో అడుగుపెట్టిన స్టార్టప్ వ్యవస్థాపకులను మోదీ అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో స్థిరత్వం ఎంతో ముఖ్యమని, దీనివల్ల రిస్క్ తీసుకునే వ్యాపారవేత్తలకు పూర్తి భరోసా లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. తమ తప్పిదాల వల్ల ఏదైనా సమస్య వస్తే అది వేరే విషయమని, కానీ ప్రభుత్వ విధానాల మార్పులతో మధ్యలో వదిలివేయరనే నమ్మకం ఉండాలని తెలిపారు. రిస్క్ తీసుకునే వారికి భరోసా కల్పించే వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**రిస్క్ తీసుకుంటేనే మనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానం**

మరోవైపు, అంతరిక్ష రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను భారత్ ఆకర్షించగలదని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ రంగంలో భవిష్యత్తును నిర్మించుకోవాలనుకునే ప్రపంచ నిపుణులు భారత్‌కు వచ్చేలా ఒక ప్రత్యేకమైన వాతావరణాన్ని సృష్టించాలని చెప్పారు. రిస్క్ తీసుకుంటేనే మనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోగలమని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం విషయంలో భారత్‌కు ఎలాంటి కొరత లేదని, ఖర్చుల పరంగా కూడా భారత్ పోటీదారుగా ఉందని అన్నారు.

**'ప్రజల జీవితాలను ఎలా సులభతరం చేయవచ్చో ఆలోచించాలి'**

ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో స్టార్టప్‌లకు మోదీ పలు కీలక సూచనలు చేశారు. అంతరిక్ష సంస్థలు కేవలం ఉపగ్రహాలు, ప్రయోగాలకే పరిమితం కాకుండా తమ సాంకేతికతతో ప్రజల జీవితాలను ఎలా సులభతరం చేయవచ్చో ఆలోచించాలని అన్నారు. అలాగే, వ్యవసాయ రంగంలో పనిచేసే స్పేస్ టెక్నాలజీ సంస్థలు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విభాగాలతో కలిసి పనిచేస్తే రైతులకు మెరుగైన సమాచారం అందించవచ్చని చెప్పారు.

అంతరిక్ష సంస్థలు, ఇతర రంగాల్లో పనిచేస్తున్న సంస్థలతో స్పేస్ స్టార్టప్‌లు మరింతగా భాగస్వామ్యాలు ఏర్పరచుకోవాలని చెప్పారు. అంతరిక్ష వ్యర్థాలపై పనిచేసే కంపెనీలు, పర్యావరణ సంస్థలతో కలిసి తమ సాంకేతిక పరిష్కారాలను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవచ్చని ఉదహరించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో మరింత సహకారం అందించుకోవాలని మోదీ పేర్కొన్నారు. దీనివల్ల పిల్లల్లో చిన్న వయస్సు నుంచే అంతరిక్ష రంగం పట్ల ఉత్సుకత, ఆసక్తి కలుగుతాయని ఆయన అన్నారు. కాగా, ఈ సమావేశంలో స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్, పిక్సెల్, ధ్రువ స్పేస్, గెలాక్సీ, పియర్‌సైట్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, దిగంతర, శాట్‌స్యూర్, సుహోరా టెక్నాలజీస్, మనస్తు స్పేస్, ఆస్ట్రోబేస్, టేక్‌మీ2స్పేస్, వ్యోమిక్, ఆర్బిట్‌ఎయిడ్ ఏరోస్పేస్, స్కైసర్వ్ (హైస్పేస్), సెరెండిపిటీ స్పేస్‌తో సహ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

## బంగ్లాదేశ్‌లో ఘోరం..

**మొదటి పేజీ తరువాయి...**

కుటుంబ సభ్యుల ఫోన్లు సైతం కలవకపోవడంతో ఆందోళనకు గురైన ఆమె పోలీసులకు సమాచారం చేరవేశారు. పోలీసులు శనివారం రాత్రి తాళం వేసి ఉన్న ఆ ఇంటి తలుపులను పగలగొట్టి చూడగా నలుగురు హత్యకు గురై కనిపించారు. చక్రవర్తి మృతదేహం ఇంటి పైకప్పుపైన, భార్య, కుమార్తె మృతదేహాలు మెట్లపైన, కుమారుడి మృతదేహం ఇంట్లోని మంచం కింద లభ్యమయయాయి.

గురువారం రాత్రి ఈ హత్యలు జరిగినట్లు పోలీస్ కమిషనర్ మహ్మద్ అబ్దుల్ తెలిపారు. ఇద్దరు దుండగులు డ్రగ్స్ తీసుకోవడానికి చక్రవర్తి ఇంటిపైకి వెళ్లారు. దాన్ని గమనించిన గణపతి వారిని ప్రశ్నించడంతో తమను గుర్తుపట్టారని, టవల్‌తో మెడకు చుట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. ఈ క్రమంలో శబ్దం రావడంతో భార్య ప్రీతిలత పైకి వెళ్లగా ఆమెను సైతం గొంతునులిమి హత్య చేశారు. అనంతరం వారి పిల్లలను చంపారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు అనుమానితులను గుర్తించి విచారిస్తున్నట్లు తెలిపారు

## మున్సిపల్ ఎన్నికల కసరత్తు ప్రారంభం

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల ఎన్నికల సన్నాహాలకు సంబంధించి పురపాలక శాఖ కీలక కసరత్తు ప్రారంభించింది. స్థానిక సంస్థల సమగ్ర వివరాల సేకరణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు, పదహారవ ఆర్థిక సంఘం నిధుల అంశాలు, పాలకవర్గాల ఏర్పాటు నిబంధనలపై స్పష్టతనిస్తూ మార్గదర్శకాలు జారీ అయ్యాయి. వార్డుల వారీగా ఓటర్ల జాబితా పరిశీలనతో పాటు ఎన్నికల సంఘం సమన్వయంతో చేపట్టాల్సిన ఎన్నికల పూర్వ పనులపై ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. స్థానిక పాలనను బలోపేతం చేసే క్రమంలో నిబంధనల ప్రకారం అన్ని ప్రక్రియలను గడువులోగా పూర్తి చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, శిక్షణ ప్రక్రియల పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందుతున్నాయి. ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం పోర్టల్ ద్వారా నేరుగా పరిశీలించుకోవచ్చు.

# డీఎస్సీ, ఏపీపీఎస్సీలపై సీబీఐ విచారణకు సిద్ధమా...?

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాంతీయ సమన్వయకర్త, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలు, గత వైయస్సార్సీపీ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ నియామకాలపై ఏకకాలంలో సీబీఐ విచారణ వేయాలని మాజీ సీఎం వైఎస్.జగన్ విసిరిన సవాల్‌కు సమాధానం చెప్పలేక సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శాసనసభలోనూ, బయటా తోకముడిచారని ఆయన తేల్చి చెప్పారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల

సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో తీవ్ర వర్షాభావ, కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆదుకునే ప్రత్యామ్నాయ ప్రణాళికలు ప్రకటించకుండా, కరువు ప్రాంతంగా గుర్తించకుండా చంద్రబాబు ఈవెంట్ మేనేజ్‌మెంట్ రాజకీయాలకు పరిమితమయ్యారని మండిపడ్డారు. మరోవైపు విశాఖలో ఏర్పాటు చేస్తున్న డేటా సెంటర్ల ద్వారా లక్షలాది ఉద్యోగాలు వస్తాయంటూ మంత్రి లోకేష్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, వేల కోట్ల రాయితీలు, భూములు కట్టబెడుతూ నగరాన్ని తీవ్ర నీటి సంక్షోభం, పర్యావరణ ముప్పులోకి నెడుతున్నారని విమర్శించారు. అయితే డీఎస్సీ అక్రమాల నుంచి తన కొడుకు లోకేష్‌ను ఎలా కాపాడుకోవాలనే తాపత్రయమే చంద్రబాబు ప్రసంగాల్లో కనిపిస్తోందని, గత వారం మా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన సవాల్ విసిరారని పేర్కొన్నారు. మా హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ నియామకాలు, కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ కుంభకోణం.. ఈ రెండింటిపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారని, నిజాలు నిరూపించుకోవడానికి సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందని ప్రశ్నించారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా పేరిట 372 మందికి నేరుగా అక్రమంగా ఉద్యోగాలు ఇచ్చేశారు. ఒక్కో ఉద్యోగానికి రూ.14 లక్షల చొప్పున బేరసారాలు సాగిన ఆడియో, వీడియో క్లిప్పింగులు బయటపడినా ప్రభుత్వం సమాధానం చెప్పదు. అసెంబ్లీలో నిందితులను రిమాండ్‌కు పంపామని చెప్పి, స్టేషన్ బెయిలిచ్చి పంపించి, వారిని కాపాడుతూ తండ్రీకొడుకులు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. పరీక్షలు నిర్వహించే వ్యవస్థలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వస్తే, పేపర్ లీక్ బండారం బయటపడుతుందని భయపడి అతను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు కూడా రాలేదు. వైయస్సార్సీపీ హయాంలో 1.30 లక్షల సచివాలయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశాం. కూటమి ప్రభుత్వం కేవలం 15 వేల పోస్టులు తీసి 3 లక్షల మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటోందన్నారు.

**లోకేష్ తోడల్లుడు, కూటమి ఎమ్మెల్యేల సిఫార్సులతోనే పోస్టుల దోపిడీ..!**

ఒలింపిక్ విజేత పీవీ సింధుకు ఉద్యోగం ఇచ్చిన ఉదంతాన్ని ఈ అక్రమాలకు పోలుస్తారా? గుర్తింపు లేని సంఘాల సర్టిఫికెట్లతో విద్యాశాఖ మంత్రి తోడల్లుడు విశాఖ ఎంపీ భరత్, ఎమ్మెల్యే కూన రవికుమార్ సంతకాలు పెట్టి తమ వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇప్పించుకున్నారు. ఇందుకోసం జీవో నెం. 23, 56 లను తెచ్చి తమ వాళ్లతో అప్లై చేయించి, ఆ వెంటనే గేట్లు మూసివేసి 372 మందికి అక్రమంగా పోస్టింగులు ఇచ్చారు. ఈ కుంభకోణంపై శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేక పారిపోయిందని మండిపడ్డారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, ఎస్ ఇ సి సభ్యులు రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ ఉద్యోగార్థులకు తీపి కబురు

**సిఈడిఎం ఆధ్వర్యంలో ఆన్ లైన్,ఆఫ్ లైన్ విధానంలో శిక్షణ**

**మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

**అమరావతి, ఆగస్టు23 (జయ జయహే)**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల జాతర జాబ్ క్యాలెండర్ -2026 ను కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు మరో తీపి కబురు ప్రకటించింది. జాబ్ క్యాలెండర్ లో భర్తీ చేయనున్న10,060 పోస్టుల భర్తీకి నిర్వహించే పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రకటించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉచిత శిక్షణను సిఈడిఎం (సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్) ఆధ్వర్యం లో ఆన్ లైన్,ఆఫ్ లైన్ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ వెల్లడించారు.నాలుగు విడతల్లో పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీ షెడ్యూల్ ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయం ను మంత్రి గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డీ ఎస్ సీ నిర్వహించి 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అందులో 1650 మంది మైనారిటీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందినట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా జాబ్ క్యాలెండర్ -2026 ను కూటమి ప్రభుత్వం ప్రకటించడం పట్ల నిరుద్యోగ యువతలో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలన్న తపన, కసి పెరిగాయన్నారు. పోటీ పరీక్షలను ప్రతిష్టాత్మకంగా అభ్యర్థులందరూ భావించి పోటీ పడనున్న నేపథ్యంలో మైనారిటీ విద్యార్థులకు మేలు చేకూర్చేలా సిఈడిఎం ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వాలని మైనారిటీ మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని పేర్కొన్నారు. మైనారిటీ అభ్యర్థుల్లో అత్యధిక శాతం పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, ఉద్యోగాల జాతరలో కొలువులు సాధించేందుకు ఉచిత శిక్షణ మైనారిటీ అభ్యర్థులకు అండగా నిలుస్తుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గ్రూప్-1, గ్రూప్ -2, వివిధ శాఖల్లో ఇంజనీరింగ్ పోస్టులు, ఉపాధ్యాయ, పోలీసు, సంక్షేమ శాఖలోని ఖాళీలు, తదితర పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షలకు మైనారిటీ అభ్యర్థులు సంసిద్ధం కావాలని మంత్రి సూచించారు. సిఈడిఎం ఆధ్వర్యంలో ఉద్యోగార్థులకు నిర్వహించబోయే ఉచిత శిక్షణకు సంబంధించిన కార్యాచరణ షెడ్యూల్ ను నోటిఫికేషన్ల జారీ అనంతరం వెల్లడి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ విధానం తో పాటు ఆఫ్ లైన్ కూడా ఉచిత శిక్షణ ఇచ్చే ఏర్పాట్లను మైనారిటీ మంత్రిత్వ శాఖ పకడ్బందీగా నిర్వహిస్తుందని,మైనారిటీ ఉద్యోగార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.






## మేజిక్ స్టార్ డా.బోస్‌కు హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డ్

**భీమవరం(జయ జయహే)**

ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, రచయిత మేజిక్ స్టార్ డా. బోస్‌ను అమెరికా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అత్యంత ప్రముఖ వ్యక్తిగా గుర్తించింది. మేజిక్ రంగంలో అసాధారణ ప్రతిభ, అంకిత భావం, సేవా దృష్టి కలిగిన మెజీషియన్‌గా ఆయనను ఆ సంస్థ అభివర్ణించింది. అమెరికా దేశపు 250వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'హాల్ ఆఫ్ ఫేమ్' అవార్డుకు బోస్ మిక్కిలి అర్హత కలిగిన వ్యక్తిగా ప్రకటించింది. ఆ మేరకు ఆయనకు ఆ అవార్డునూ, ప్రశంసా పత్రాన్నీ అందజేసింది. మేజిక్ రంగంలో దశాబ్దాలుగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న బోస్ యిటీవలనే 'మెజీషియన్‌గా, రచయితగా 55 సంవత్సరాల నా ప్రస్థానం' అనే తన స్వీయ చరిత్ర గ్రంథాన్ని ప్రచురించి, విడుదల చేసారు.



## సముద్ర ప్రాంత విధ్వంసానికి ప్రభుత్వం కుట్ర

**రేర్ ఎర్త్ మినరల్ ఆదాయానికి సర్కార్ ఆరాటం**

**టెక్కలి ఆగస్టు 23 జయ జయహే**

సముద్ర తీరాల విధ్వంసానికి కూటమి ప్రభుత్వం తీరని కుట్ర చేస్తుందని రేర్ ఎర్త్ మినరల్ ఆదాయానికి అన్ని రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని దీన్ని వ్యతిరేకిస్తున్నామని శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి డి గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు తెలిపారు.టెక్కలి సిపిఎం కార్యాలయంలో మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతంలో గార్ నైట్ ఎలిమినైట్, జీర్కాన్, టైటానియం వంటి రేర్ ఎర్త్ మినరల్ కనిజాల ప్రవకాల కోసం ప్రభుత్వం సమాలోచనలు చేస్తుందని ఇది తీర ప్రాంతం తో పాటు జిల్లా వాసులకు పెను ప్రమాదం పొంచి ఉందని సిపిఎం ప్రతినిధులు స్పష్టం చేశారు. సముద్ర తీర ప్రాంతం లోని వేలకోట్ల ఆదాయం కోసం ప్రభుత్వం స్థానిక మత్స్యకార గ్రామాలు, ప్రజలను చిన్న భిన్నం చేస్తుందని ఇది తగదని స్థానిక రైతుల పంటలు నాశనమైపోతాయని మళ్లీ మత్స్యకారులు, స్థానిక రైతులకు వలస బాట తప్పదని సిపిఎం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం , టెక్కలి , సంతబొమ్మాలి, మండలాల్లోని 27 పంచాయతీల్లో 38 వేల ఎకరాల భూమిని పారిశ్రామిక కారిడార్ పేరిట బలవంతపు భూసేకరణ తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నా రు,ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ కొల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## రామ్ మాధవ్‌ను కలిసిన కరణంరెడ్డి

**న్యూఢిల్లీ: (జయ జయహే)**

బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రామ్ మాధవ్‌ను బీజేపీ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలిశారు. న్యూఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా కరణంరెడ్డి నరసింగరావు రామ్ మాధవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన రామ్ మాధవ్, పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.భేటీలో పార్టీ వ్యవహారాలు, ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ సంస్థాగత బలోపేతం, మీడియా సమన్వయం తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు.



## అగనంపూడిలో మానవతా శాఖ ప్రారంభం

**వైభవంగా మానవతా 22 వ వార్షికోత్సవం**

**విశాఖపట్నం, ఆగష్టు 23, జయ జయహే :**

అగనంపూడి సి డబ్ల్యూ సి లో మానవతా స్వచ్ఛంద సంస్థ 22వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మానవతా స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ డాక్టర్ కోడూరి రాధా పుష్పవతి హాజరై కేక్ కట్ చేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిమ్మల రామచంద్రారెడ్డి 2004వ సంవత్సరంలో 108 మంది సభ్యులతో ప్రారంభించిన మానవతా స్వచ్ఛంద సంస్థ నేడు 95 వేల సభ్యులకు పెరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 144 శాఖలతో సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పర్యావరణం పరిరక్షణ ,రక్తదానం ఏర్పాటు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్షిప్స్, నైతిక విలువల బోధన, పేదవారికి అంబులెన్స్ సేవలు, ఉచిత వైద్య శిబిరాలు, వంటి ఆత్మీయ సహకారంతో మానవతా స్వచ్ఛంద సంస్థ అగనంపూడి శాఖను ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశాఖ ఉమ్మడి జిల్లాల మానవతా అధ్యక్షులు దీననం కొండ కృష్ణంరాజు మాట్లాడుతూ విశాఖ ఉమ్మడి జిల్లాలో గాజువాక కొత్త రోడ్డు, ముక్కు నగరం కోరుకొండ పాలెం, వేపాడ, అడ్డరోడ్డులో మానవతా శాఖలున్నాయని, అగనంపూడి ప్రాంతంలో మానవతా శాఖ ప్రారంభం జరిగినందున సేవా తత్పరులు ఈ సంస్థలో చేరాలని పిలుపునిచ్చారు. ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అగనంపూడి సి డబ్ల్యూ సిమానవతా జిల్లా సెక్రెటరీ పి శ్రీనివాసరావు కార్యదర్శిమానవతా గాజువాక శాఖ అధ్యక్షులు కే రమణ అగనంపూడి ఏరియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కోసూరి తాతారావు కే పి వి ప్రసాద్ చిత్త రామారావు పూడి సత్యారావు బొండా ఈశ్వరరావు కడిమి హనుమంతరావు సాయన సన్యాసిరావు ఎస్ సుబ్రహ్మణ్యం దాసరి జయలక్ష్మి మరియు మానవతా ప్రతినిధులుజి లక్ష్మణ్ టి రవికృష్ణ పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయంగా సమ న్యాయం చేయాలి

**34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు కృతజ్ఞతలు**

**బీసీ సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్**

**విశాఖపట్నం, ఆగష్టు 23, జయ జయహే**




బీసీలకు 34 శాతం రిజర్వేషన్లతో అన్ని సామాజిక వర్గాలకి రాజకీయ సామాజిక న్యాయం జరగాలని బీసీ సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని బీసీల అభివృద్ధి, బీసీల సంక్షేమము, బీసీల రాజ్యాధికారములో భాగస్వాములను చేయాలని పనిచేస్తున్నటువంటి ఈ కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని రాజకీయ చైతన్యం తీసుకురావాలనే సదుద్దేశంతో బీసీ వర్గాలకి న్యాయం జరిగేలా చూడాలన్నారు. నిర్మాణాత్మకమైన చర్యలను చేపడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని వెనువెంటనే స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకునీ బీసీ రిజర్వేషన్లను అమలు చేయడమే కాకుండా తక్షణమే జీవోలను తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఈ యొక్క ప్రభుత్వం తీసుకున్న చర్యలకు బీసీ సంఘాల తరఫున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అందుకు సహకరించినటువంటి కూటమి పార్టీ ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదేస్ఫూర్తితో రేపు జరగబోయే అన్ని కార్పొరేషన్ , పంచాయతీలలోనూ, మున్సిపాలిటీలలో, జిల్లా పరిషత్‌లలో జరిగే ఎన్నికలలో, నామినేటెడ్ పదవుల్లో ఇటు స్థానిక సంస్థల ఎన్నికలలో గాని అన్నిటిలో కూడా అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగేలాగా ప్రాధాన్యత లభించేలాగా అన్ని వర్గాల వారికి రాజకీయ సామాజిక న్యాయం జరిగేలాగా కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని అందరికీ న్యాయం చేయాలని బీసీలు సంఘాల తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.




## రోటరీ ఫౌండేషన్ విరాళాల్లో నిడదవోలు రోటరీ క్లబ్‌కు జిల్లా స్థాయిలో 6వ స్థానం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

రోటరీ ఫౌండేషన్‌కు విరాళాలు అందించడంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో 6వ స్థానాన్ని కైవసం చేసుకుంది. సమాజ సేవలో నిరంతరం భాగస్వాములవుతున్న క్లబ్ సభ్యులు మొత్తం 1,198.42 అమెరికన్ డాలర్ల విరాళాలను సేకరించి ఈ ఘనత సాధించారు.జిల్లా స్థాయిలో అత్యధిక విరాళాలు సేకరించిన క్లబ్బుల్లో గ్రేటర్ విశాఖ మొదటి స్థానంలో, కాకినాడ రెండో స్థానంలో, శ్రీ దుర్గ మూడో స్థానంలో, విశాఖపట్నం నాలుగో స్థానంలో, కాకినాడ సెంట్రల్ ఐదో స్థానంలో, నిడదవోలు ఆరో స్థానంలో నిలిచాయి.ఈ సందర్భంగా క్లబ్‌కు ఈ ఘనత సాధించడంలో కీలకంగా కృషి చేసిన మాజీ అధ్యక్షులు మీసాల శివరామ హరిప్రసాద్, క్లబ్ అధ్యక్షులు మారిశెట్టి అమ్మిరాజు, కార్యదర్శి చిలకల మల్లికార్జునరావుతో పాటు రోటరీ సభ్యులను, పుర ప్రముఖులు అభినందించారు. సమాజ సేవలో నిడదవోలు రోటరీ క్లబ్ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



## గల్ఫ్‌లో భారతీయ కార్మికుడి
# ప్రాణానికి విలువ ఎంత?

(హెచ్.ప్రతాప్)

**విదేశాల్లో ఉపాధి పొందుతున్న భారతీయులు దేశ ఆర్థిక వ్యవస్థకు కనిపించని బలమైన స్తంభాలుగా నిలుస్తున్నారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు తమ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, దేశానికి భారీగా విదేశీ మారకద్రవ్యాన్ని సమకూరుస్తున్నారు. అయితే వారి శ్రమ వెనుక దాగి ఉన్న మానవ వ్యయాన్ని విస్మరించలేం. 2021 నుంచి 2025 మధ్య గల్ఫ్ సహకార మండలి దేశాల్లో సుమారు 33 వేల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడైన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. విదేశాల్లో నమోదైన భారతీయ కార్మికుల మరణాల్లో దాదాపు సగం గల్ఫ్ దేశాల్లోనే సంభవిస్తున్నాయన్న వాస్తవం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది.ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే వారి భద్రతకు బలమైన వ్యవస్థ అవసరం అన్న వాదన ఇప్పుడు ఊపందుకుంది.**

సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్, ఒమన్, బహ్రెయిన్ దేశాల్లో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. నిర్మాణం, మౌలిక సదుపాయాలు, రవాణా, సేవలు, పారిశ్రామిక రంగాల్లో వారి శ్రమ కీలకంగా మారింది. 2024--25లో గల్ఫ్ ప్రాంతం నుంచి భారత్‌కు వచ్చిన రెమిటెన్సులు సుమారు 56 బిలియన్ డాలర్లకు పైగా ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. అంటే గల్ఫ్‌లో పనిచేస్తున్న భారతీయులు తమ కుటుంబాలకే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా కీలకమైన తోడ్పాటును అందిస్తున్నారు. అలాంటి వారి భద్రతను కేవలం సంక్షేమ అంశంగా కాకుండా జాతీయ విధాన ప్రాధాన్యతగా చూడాల్సిన అవసరం ఉంది.

అధిక ఉష్ణోగ్రతల్లో ఎక్కువ గంటలు పనిచేయడం, నిర్మాణ ప్రదేశాల్లో ప్రమాదకర పరిస్థితులు, తగిన భద్రతా పరికరాల కొరత, నాసిరకం వసతి, వైద్య సదుపాయాల పరిమితి వంటి అంశాలు వలస కార్మికుల ప్రమాదాన్ని పెంచుతున్నాయి. 2024లో కువైట్‌లోని మంగాఫ్ కార్మికుల నివాస భవనంలో జరిగిన అగ్నిప్రమాదంలో 46 మంది భారతీయులు మరణించడం ఈ ప్రమాదాలకు విషాదకర ఉదాహరణ. ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం, ఒక ఆదాయ వనరు, ఎన్నో ఆశలు ఉంటాయి. అందువల్ల మరణాల సంఖ్యను కేవలం గణాంకంగా చూడటం సరైంది కాదు.

భారత్ ఇప్పటికే ఈమైగ్రేట్ వంటి వ్యవస్థలను అమలు చేస్తోంది. అయితే వాటి పరిధిని మరింత విస్తరించాల్సిన సమయం వచ్చింది. విదేశాలకు వెళ్లే ముందు కార్మికుల నైపుణ్యాలతోపాటు భద్రతా శిక్షణ తప్పనిసరి చేయాలి. ఉద్యోగదాతలు, వేతనాలు, వసతి, పని ప్రదేశం, బీమా, అత్యవసర సంప్రదింపు వివరాలు వంటి సమాచారాన్ని డిజిటల్ వ్యవస్థలో నమోదు చేసి, కార్మికుడికి సులభంగా అందుబాటులో ఉంచాలి. భద్రతా నిబంధనలు పదేపదే ఉల్లంఘించే సంస్థలను గుర్తించి, వాటిపై చర్యలు తీసుకునే వ్యవస్థను కూడా బలోపేతం చేయాలి.

అత్యవసర పరిస్థితుల్లో భారతీయ రాయబార కార్యాలయాలను సంప్రదించడం సులభంగా ఉండాలి. 24 గంటల హెల్ప్‌లైన్, బహుభాషా సహాయ కేంద్రాలు, న్యాయ సహాయం, ప్రమాదాల సమయంలో కుటుంబ సభ్యులకు తక్షణ సమాచారం, మరణించిన వారి మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడంలో వేగవంతమైన సహాయం వంటి సేవలు మరింత సమర్థంగా పనిచేయాలి. గల్ఫ్ దేశాలతో ద్వైపాక్షిక చర్చల్లో కార్మిక భద్రతను వాణిజ్యం, ఇంధనం, పెట్టుబడులతో సమాన ప్రాధాన్యత కలిగిన అంశంగా చేర్చాలి.

విదేశీ ఉపాధి భారతీయ కుటుంబాలకు ఆర్థిక పురోగతికి మార్గం కావాలి; ప్రాణాలను పణంగా పెట్టే ప్రయాణంగా మారకూడదు. దేశానికి వచ్చే రెమిటెన్సుల విలువ ఎంత పెద్దదైనా, వాటిని సంపాదించే భారతీయుడి ప్రాణం అంతకంటే విలువైనది. గల్ఫ్ దేశాలతో భారత్ సంబంధాలు మరింత బలపడుతున్న కొద్దీ, అక్కడ పనిచేస్తున్న భారతీయుల భద్రతకు కూడా అంతే బలమైన భరోసా కల్పించాలి. ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అయితే, ఆ ఉపాధి సురక్షితంగా ఉండేలా చేయడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత.



# యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ సృష్టి సమాంతరంగా సాగాలి

(ప్రతాప్)

**భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న సమయంలో, ఆ వృద్ధి ఫలాలు ఉద్యోగాల రూపంలో ఎంత విస్తృతంగా ప్రజలకు చేరుతున్నాయన్నది కీలకంగా మారింది. తాజా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం 2026 ఏప్రిల్--జూన్ త్రైమాసికంలో 15 సంవత్సరాలు, అంతకంటే పైబడిన వారిలో దేశవ్యాప్త నిరుద్యోగ రేటు 5.4 శాతంగా నమోదైంది. జనవరి--మార్చి త్రైమాసికంలోని 5.0 శాతంతో పోలిస్తే ఇది 0.4 శాతం పాయింట్ల పెరుగుదల. అయితే ఈ ఒక్క సంఖ్యతో భారత ఉద్యోగ మార్కెట్ పరిస్థితిని అంచనా వేయడం సరైంది కాదు.**



ప్రాంతాల వారీగా చూస్తే గ్రామీణ నిరుద్యోగం 4.8 శాతం, పట్టణ నిరుద్యోగం 6.7 శాతంగా ఉంది. గ్రామీణ రేటు కూడా గత త్రైమాసికంలోని 4.3 శాతం నుంచి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో విద్యార్హతలకు అనుగుణమైన ఉద్యోగాల కోసం పెరుగుతున్న పోటీ, అవకాశాల కేంద్రీకరణ, నైపుణ్యాల సరిపోలిక వంటి అంశాలు ఈ వ్యత్యాసాన్ని ప్రభావితం చేయవచ్చు.

అయితే అత్యంత ముఖ్యమైన అంశం యువ నిరుద్యోగం. 15--29 సంవత్సరాల యువతలో నిరుద్యోగం 15.9 శాతంగా ఉంది. గ్రామీణ యువతలో 14.7 శాతం, పట్టణ యువతలో 18.2 శాతంగా నమోదైంది. విద్య నుంచి ఉద్యోగానికి మారే దశలో యువతకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు, ప్రాక్టికల్ అనుభవం, అప్రెంటిస్‌షిప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ మార్గదర్శకత్వం మరింత అవసరమని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి.

ఇక్కడ ఉద్యోగాల సంఖ్యతో పాటు ఉద్యోగ నాణ్యత కూడా ముఖ్యమే. స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత, నైపుణ్యాభివృద్ధికి అవకాశం, కెరీర్ పురోగతి కలిగిన ఉద్యోగాలు ఆర్థిక వ్యవస్థకు ఎక్కువ విలువను అందిస్తాయి. అందువల్ల భవిష్యత్ ఉపాధి వ్యూహం "ఎన్ని ఉద్యోగాలు?"తో పాటు "ఎలాంటి ఉద్యోగాలు?" అనే ప్రశ్నకు కూడా సమాధానం ఇవ్వాలి.

మహిళల ఉపాధి భాగస్వామ్యం మరో కీలక అంశం. పట్టణ మహిళల నిరుద్యోగ రేటు 8.7 శాతం, పట్టణ పురుషుల రేటు 6.1 శాతంగా ఉంది. రవాణా, భద్రత, శిశు సంరక్షణ, అనువైన పనివేళలు, నైపుణ్య శిక్షణ వంటి అంశాలు మహిళల ఉద్యోగ భాగస్వామ్యాన్ని ప్రభావితం చేస్తాయి. మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించడం సామాజిక పురోగతితో పాటు దేశ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచే ఆర్థిక అవకాశంగా చూడాలి.

మరో ముఖ్యమైన సూచిక లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ (ఎల్ పి ఎఫ్ ఆర్). ఏప్రిల్--జూన్ 2026లో మొత్తం ఎల్ పి ఎఫ్ ఆర్ 54.6 శాతంగా ఉంది. గత త్రైమాసికంలోని 55.5 శాతంతో పోలిస్తే ఇది తగ్గింది. ఉద్యోగం కోసం ప్రయత్నించడం మానేసిన వ్యక్తి నిరుద్యోగిగా కాకుండా శ్రామిక శక్తి వెలుపల ఉన్న వ్యక్తిగా లెక్కించబడవచ్చు. అందుకే నిరుద్యోగ రేటుతో పాటు ఎల్ పి ఎఫ్ ఆర్ , వర్కర్ జనాభా నిష్పత్తి , వేతనాలు, పని గంటలు, ఉద్యోగ స్థిరత్వం వంటి సూచికలను కూడా పరిశీలించాలి.

జూన్ 2026 నెలవారీ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే గణాంకాల్లో నిరుద్యోగ రేటు 5.5 శాతంగా నమోదైంది. దీనిని ఏప్రిల్--జూన్ త్రైమాసికపు 5.4 శాతంతో నేరుగా పోల్చకూడదు. ఒకటి నెలవారీ గణాంకం కాగా, మరొకటి మూడు నెలల కాలానికి సంబంధించినది. సీజనల్ మార్పులు కూడా నెలవారీ ఉద్యోగ గణాంకాలను ప్రభావితం చేయవచ్చు.

భారత్‌కు గ్రామీణ ఉపాధి విస్తరణ కూడా అవసరం. ఆహార ప్రాసెసింగ్, గిడ్డంగులు, కోల్డ్ చైన్, లాజిస్టిక్స్, గ్రామీణ పర్యాటకం, చిన్న పరిశ్రమలు, డిజిటల్ సేవలు వంటి వ్యవసాయేతర రంగాలను విస్తరించడం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలను పెంచవచ్చు. అదే సమయంలో టైర్-2, టైర్-3 నగరాలను కొత్త ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా మెట్రో నగరాలపై ఉద్యోగ ఒత్తిడిని తగ్గించవచ్చు.

తయారీ రంగం కూడా ఉద్యోగ సృష్టికి ప్రధాన ఆధారం. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఔషధాలు, ఆటోమొబైల్స్, యంత్రసామగ్రి, పునరుత్పాదక ఇంధన పరికరాలు, ఆహార ప్రాసెసింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెరిగితే ప్రత్యక్ష ఉద్యోగాలతో పాటు సరఫరా గొలుసులో పరోక్ష ఉపాధి కూడా పెరుగుతుంది. సేవారంగంలో ఆఈ, డిజిటల్ సేవలు, ఫిన్‌టెక్, ఆరోగ్య సేవలు, పరిశోధన, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాలు అధిక విలువ కలిగిన కొత్త అవకాశాలను సృష్టించగలవు.

ఈ అవకాశాలను వినియోగించుకోవాలంటే విద్య--నైపుణ్యం--పరిశ్రమ మధ్య అనుసంధానం బలపడాలి. డిగ్రీల సంఖ్య కంటే పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు ముఖ్యం. అప్రెంటిస్‌షిప్‌లు, పరిశ్రమ భాగస్వామ్యంతో శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, డిజిటల్ సామర్థ్యాలు యువతను ఉద్యోగ మార్కెట్‌కు మరింత సిద్ధం చేయగలవు.

భారత్ 20 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే దీర్ఘకాలిక లక్ష్యాన్ని పరిశీలించినా ఉద్యోగాల సృష్టి కీలకం. ఆర్థిక వృద్ధి ప్రజల ఆదాయాలు, వినియోగం, జీవన ప్రమాణాలను మెరుగుపరచాలంటే అది ఉద్యోగాలను సృష్టించే, ఉత్పాదకతను పెంచే, విస్తృతంగా పంచబడే వృద్ధిగా ఉండాలి. యువ జనాభా భారతదేశానికి గొప్ప ఆర్థిక వనరు; వారికి సరైన నైపుణ్యాలు, అవకాశాలు లభిస్తే అదే జనాభా దేశ అభివృద్ధికి ప్రధాన శక్తిగా మారుతుంది.

కాబట్టి 5.4 శాతం నిరుద్యోగ రేటును కేవలం ఆందోళనగా కాకుండా ఉపాధి వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దేందుకు ఒక సూచికగా చూడాలి. యువతకు మొదటి ఉద్యోగం, మహిళలకు విస్తృత అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర ఉపాధి, పట్టణాల్లో నాణ్యమైన ఉద్యోగాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు---ఇవన్నీ సమన్వయంగా ముందుకు సాగాలి.

చివరికి భారతదేశం ఎదుర్కొంటున్న అసలు ప్రశ్న కేవలం నిరుద్యోగ రేటును తగ్గించడం కాదు. ప్రతి యువ ప్రతిభకు సరైన అవకాశం, ప్రతి నైపుణ్యానికి తగిన పని, ప్రతి ప్రాంతానికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడం అసలు లక్ష్యం కావాలి. ఆర్థిక వృద్ధి, ఉత్పాదకత, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ సృష్టి కలిసి ముందుకు సాగినప్పుడే భారత జనాభా శక్తి నిజమైన ఆర్థిక బలంగా మారుతుంది.

# మృత్యు రహదారులు.. బాధ్యత ఎవరిది?

**వేగమే ప్రాణాంతకం.. మద్యం, మత్తు, మొబైల్‌తో ముప్పు మరింత పెరుగుతోంది**

**తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు.. రోడ్డున పడుతున్న కుటుంబాలు.. ప్రమాదాల్లో ఎక్కువగా యువత ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. కుటుంబానికి అండగా నిలవాల్సిన వయసులోనే జీవితాలు అర్ధంతరంగా ముగుస్తున్నాయి.**




ఉదయం ఇంటి నుంచి బయలుదేరిన మనిషి సాయంత్రానికి తిరిగొస్తాడని కుటుంబం ఎదురుచూస్తుంది. కానీ ఒక్క ఫోన్‌కాల్ ఆ ఇంటి ఆనందాన్ని విషాదంగా మారుస్తోంది.

"యాక్సిడెంట్ అయింది.."

ఈ రెండు మాటల వెనుక ఓ కుటుంబం కన్నీరు.. ఓ చిన్నారి భవిష్యత్తు.. ఓ తల్లి ఆశ.. ఓ జీవిత భాగస్వామి ఆధారం ఉంటాయి.

రోడ్డు ప్రమాదం కేవలం వాహనాల ఢీకొనడం కాదు.. ఒక కుటుంబం జీవితాన్ని మార్చే విషాదం.

**గణాంకాలు హెచ్చరిస్తున్నాయి**

తెలంగాణలో 2024లో 25,934 రోడ్డు ప్రమాదాలు నమోదై 7,281 మంది ప్రాణాలు కోల్పోయారు. 2025లో ప్రమాదాల సంఖ్య 26,684కు చేరినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2026లోనూ ప్రమాదాల పరంపర కొనసాగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో 2024లో 19,557 ప్రమాదాలు నమోదవగా.. 8,346 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాదాల సంఖ్య తగ్గినా మరణాలు పెరగడం మరింత ఆందోళన కలిగిస్తోంది.

ఇవి కేవలం గణాంకాలు కావు.. ప్రతి సంఖ్య వెనుక ఒక జీవితం.. ఒక కుటుంబం ఉంది.

**ఐదు నిమిషాల తొందర.. జీవితాంతం విషాదం**

అతివేగం, మద్యం, మత్తు, మొబైల్ వినియోగం, రాంగ్‌రూట్, ప్రమాదకర ఓవర్‌టేకింగ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ నిర్లక్ష్యం.. ఇవన్నీ ప్రమాదాలకు ప్రధాన కారణాలు.

"ఇంకో ఐదు నిమిషాల్లో చేరాలి" అనే తొందరతో వేగం పెంచుతాం. కానీ ఆ ఐదు నిమిషాల కోసం జీవితాన్నే పణంగా పెట్టడం ఎందుకు?

గమ్యానికి ఆలస్యంగా చేరడం నష్టం కాదు.. ఇంటికే చేరుకోకపోవడమే అసలైన నష్టం.

**మైనర్ డ్రైవింగ్.. తల్లిదండ్రుల బాధ్యత**

మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం ప్రేమ కాదు.. బాధ్యతారాహిత్యం. "దగ్గరకే వెళ్తాడు.. ఏమీ కాదు" అనే నిర్లక్ష్యం ఒక్కోసారి జీవితాంతం పశ్చాత్తాపంగా మారుతుంది.

పిల్లలకు స్వేచ్ఛ ఇవ్వాలి.. కానీ వారి ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే స్వేచ్ఛ కాదు.

**తప్పు ఒక్క వాహనదారుడిదేనా ?**

రోడ్డు గుంతలు, వెలుతురు లోపం, ప్రమాదకర మలుపులు, సిగ్నలింగ్ సమస్యలు, బ్లాక్‌స్పాట్లు కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి.

ఒకే ప్రాంతంలో పదేపదే ప్రమాదాలు జరుగుతున్నాయంటే.. "ఎవరి తప్పు?"తో పాటు "ఎందుకు అదే చోట మళ్లీ మళ్లీ ప్రమాదాలు జరుగుతున్నాయి?" అనే ప్రశ్నకు అధికారులు సమాధానం వెతకాలి.

**చలాన్ భయం కాదు.. ప్రాణంపై బాధ్యత**

హెల్మెట్ పోలీసుల కోసం కాదు.. మన ప్రాణం కోసం.

సీట్‌బెల్ట్ చలాన్ కోసం కాదు.. ప్రమాద సమయంలో రక్షణ కోసం.

వేగం తగ్గించడం భయం కాదు.. బాధ్యత.

రోడ్డు భద్రత ఒక్క పోలీసుల బాధ్యత కాదు. ప్రభుత్వం, అధికారులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, వాహనదారులు.. అందరూ భాగస్వాములే.

వాహనం స్టార్ట్ చేసే ముందు ఒక్కసారి ఆలోచిద్దాం..

"నా కోసం ఇంట్లో ఎవరో ఒకరు ఎదురుచూస్తున్నారు." ఆ ఒక్క ఆలోచనే ఓ ప్రమాదాన్ని ఆపవచ్చు.

రహదారులు మృత్యుమార్గాలు కాకూడదు.
వేగం జీవితాన్ని మించకూడదు.

ప్రాణం కంటే వేగం గొప్పది కాదు..
గమ్యం కంటే జీవితం ముఖ్యం!



జి. అజయ్ కుమార్

# తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనం 'ఆంధ్రకేసరి'

## దేశభక్తికి నిదర్శనం ప్రకాశం పంతులు .. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం (జయ జయహే )**

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం దేశభక్తికి నిదర్శనమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. టంగుటూరి విగ్రహ నిర్మాణ కమిటీ, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం భీమవరం ప్రకాశం చౌక్ లోని టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారని, స్వాతంత్రోద్యమంలో ప్రకాశం పంతులు ఉద్యమం ఒక ప్రత్యేకమైనదని, భీమవరంలో ప్రకాశం పంతులు కు ఎంతో సంబంధం ఉన్నాయన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ తెలుగువారి తెగువకు నిలువెత్తు నిదర్శనం 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులని అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రజల మనసులో ఆ మహనీయులు చిరస్మరణీయంగా నిలిచారని, ఆయన త్యాగం, సాహసం భావితరాలకు ఆదర్శమన్నారు. భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ లో



టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని నెలకొల్పడం మహా అద్భుతమని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ భీమవరం ప్రకాశం చౌక్ లో ఎంతో మంది దాతలు సహకారంతో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశామని అన్నారు. అనంతరం విగ్రహ శిల్పి కరుణాకర్ ఉడాయర్, దాతలు అడబాల రామకృష్ణ, వబిలిశెట్టి కనకరాజు లతోపాటు పలువురిని సత్కరించారు. సినీ డైరెక్టర్ రేలంగి నరసింహారావు, నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, ఆర్డీవో ప్రవీణ్ కుమార్, గుండె వైద్యులు బి వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ చెరుకుపల్లి సంతోష్, బ్రహ్మాజ్యోసుల సుబ్రమణ్యం, ప్రసాద్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, అరసవల్లి సుబ్రమణ్యం, నందమూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



### కె9 కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఐ క్యాంప్

## 200 మందికి నేత్ర పరీక్షలు

**కామవరపుకోట /జంగారెడ్డిగూడెం -జయ జయ హే**

ఏజెన్సీ మెట్ట ప్రాంతాల్లో గత నాలుగేళ్లు గా వివిధ అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కె 9కాపు సంక్షేమసంఘం రావికం పాడు కార్యక్రమం విజయ వంతం చేయండంపట్ల హర్షం తెలిపారు. కామవరపు కోట మండలం రావికంపాడు పౌండేషన్ స్కూల్లో ఆదివారం డాక్టర్ అగర్వాల్ ఐ క్లినిక్ సహకారం తో మెడికల్ క్యాంప్ స్థానిక కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా 200 మందికీ పరీక్షలు జరిపినట్టు కె 9 అధ్యక్షుడు కృష్ణం రాజు పేర్కొన్నారు. ఇంతకు ముందు కూడా మెడికల్ క్యాంప్ ఈ గ్రామం లో నిర్వహించడంజరిగిందని వివరించారు.గత రెండేళ్లలో పది ప్రాంతాల్లో మెడికల్ క్యాంప్లు డాక్టర్ దుట్టా శివ శంకర రావు నిర్వాహణ లో ఏర్పాటుచేసామని వివరించారు. ఎక్కడ మెడికల్ క్యాంప్ పెట్టినా ప్రజలనుంచి విశేషస్పందన వస్తోందని కృతజ్ఞతలు తెలిపారు.అనేక కార్యక్రమాలు కె 9ద్వారా దాతలసహకారం తో ప్రతినెలా రెగ్యులర్ గా జరుగుతున్నట్టు తెలిపారు.ఐ క్యాంప్ లో మాదాసు రాజ శేఖర్, జి జ్యోతి, ఎస్ కె నజీర్ రోగులకు పరీక్షలు జరిపారు. కాగా మెడికల్ క్యాంప్ నుజంగారెడ్డిగూడెం జెడ్పిటి సి పోల్నాటి బాబ్జి,తెదేపా మండల అధ్యక్షులు కుక్కల మాధవరావు సంయుక్తంగా ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ శ్రీనివాస్,పారిజాతగిరి డైరెక్టర్ కొప్పుల నాగ సురేంద్ర గౌడసంఘం అధ్యక్షుడు సూదగాని కృష్ణ, కె 9ఉపాధ్యక్షుడు బుద్దాలసతీష్,సహాయ కార్యదర్శి మణికె సత్యనారాయణ, సామాజిక విభాగం అధ్యక్షులు ఆకుల ఏసుబాబు, యూత్ వింగ్ శీలం సతీష్ తదితరులు పాల్గొన్నారు



## బ్రాహ్మణ భవనంలో ఘనంగా శ్రీ వేదమాత గాయిత్రి విగ్రహ ప్రతిష్ట

**చోడవరం : ఆగష్టు 23, జయ జయహే**

చోడవరం శ్రీ గణేష్ గాయిత్రి బ్రాహ్మణ సేవా ట్రష్టు ఆధ్వర్యంలో బ్రాహ్మణ భవనంలో ఆదివారం శ్రీ వేదమాత గాయత్రి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ట్రస్ట్ గౌరవాధ్యక్షులు కందర్ప కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా మిహిర పత్రిక సంపాదకులు, మాస్టర్ ఈ.కె. శిష్యులు ఎం.ఆర్.ఎల్.కృష్ణ ప్రద్యుమ్న హాజ రయ్యారు. వేద రుత్వికులు ఆధ్వర్యంలో విగ్నేశ్వర పూజ,స్వస్తి పుణ్యాహవాచనం, శ్రీ సూక్త పురుష సూక్త విధానాల్లో వేదమాత గాయత్రీ దేవి హవనం, హోమాఖ్యం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేదమాత గాయత్రి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేశారు. ప్రతిరోజు త్రికాల సమయాలలో అవకాశం ఉన్నంతవరకు ప్రతి బ్రాహ్మణుడు గాయత్రి జపం చేయడం సర్వసిద్ధిని



ఇస్తుందని ఎమ్మార్ ఎల్ కృష్ణ ప్రద్యుమ్న తెలియజేశారు. వేద విదురుడు అయిన బ్రాహ్మణుడు ఎక్కడ పూజింపబడతారో, అక్కడ సర్వ సిద్దులు లభిస్తాయని తెలిపారు. ఇతరులచే పూజింపబడాలంటే బ్రాహ్మణులు సనాతన ధర్మాన్ని వీడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పుట్రేవు శ్యాంప్రసాద్, కార్యదర్శి వింజమూరి శంకర్, ఉపాధ్యక్షులు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు మంథా గౌరీ శంకర్, కందర్ప రమేష్, చెల్లూరి కృష్ణమూర్తి ఏ.ఆర్.జి. శర్మ, విశ్రాంత ఉపాధ్యాయులు గుంటూరు సత్య నారాయణ మూర్తి, బీహెచ్ దక్షిణామూర్తి, ఎం.వీరన్న పంతులు, బిజెపి నియోజకవర్గ అధ్యక్షుడు కందర్ప రమణమూర్తి, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల డైరెక్టర్ ఏవీఎస్ ప్రసాద్ రావు, వేద రుత్వికులు ధవళ శ్రీను, ధవళ ప్రసాద్, పాకల రామకృష్ణ, బ్రాహ్మణ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా యువతను ప్రోత్సహించాలి

**ప్రొ. యోగేంద్ర యాదవ్**

**విజయవాడ (జయ జయహే)**

దేశం నేడు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కార మార్గంగా యువతను ప్రోత్సహించేందుకు రాజకీయ పార్టీలు ఐక్యంగా కృషి చేయాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొ. యోగేంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.ఈ నెల 23వ తేదీ ఆదివారం విజయవాడలోని ఎమ్.బి. భవన్‌లో బి.పి. మండల్ ట్రస్ట్ అధ్యక్షులు డా॥ ఆలా వెంకటేశ్వర్లు నేతృత్వంలో బి వి ఎన్ సత్యనారాయణ అధ్యక్షతన "రాజకీయ రంగంలో యువశక్తి --- జెన్ జీ" అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొ. యోగేంద్ర యాదవ్ ప్రసంగిస్తూ గత 80 సంవత్సరాలుగా స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవిస్తున్నామని, అయితే యువతరం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేటి సమయంలో వారికి మార్గదర్శకులుగా ఉండి, వాళ్లను ప్రోత్సహిస్తూ నిర్మాణాత్మకమైన ఉద్యమాలకు రూపకల్పన చేయాలన్నారు. నేడు బి.జె.పి 'డి-లిమిటేషన్', 'ఒకే దేశం ఒకే ఎన్నికలు', 'సర్' వంటి స్వప్రయోజనకరమైన కార్యక్రమాల ద్వారా 2029లో మళ్లీ గెలవాలని ఆశిస్తోందని, దేశ ప్రజలందరినీ కుల, మత, వర్గ రాజకీయాలకు అతీతంగా కృషి చేసి మతోన్మాద శక్తులకు బుద్ధి చెప్పాలన్నారు. బి.జె.పి గత 12 సంవత్సరాలుగా మీడియాను, కార్పొరేట్ శక్తులను అడ్డుపెట్టుకుని దేశ ప్రగతికి



అడ్డుగోడగా నిలిచిందని, దీనిని దేశ ప్రజలు అర్థం చేసుకొని తిప్పికొట్టే సమయం ఆసన్నమైందన్నారు.కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన ఉద్యమం కేవలం నీట్ పరీక్ష పత్రాల లీకేజ్ పై మాత్రమే కాదని అన్ని వ్యవస్థల లీకేజీల పట్ల యువత కన్నెర్ర చేసిందని, బిజెపి ప్రజలను మతాల వారీగా చీల్చే కుట్రను భగ్నం చేసిందన్నారు. రాజనీతి శాస్త్రజ్ఞులు ఢిల్లీ యూనివర్సిటీ ప్రొ. ఎన్. సుకుమార్ ప్రసంగిస్తూ వ్యక్తి పూజ నిరంకుశత్వానికి దారి తీస్తుందని, అది ప్రజాస్వామ్య మనుగడకే పెను ముప్పుగా మారే ప్రమాదం ఉందన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన రాజకీయ పార్టీలు మోడీ, అమిత్ షా వ్యూహాలకు ఆమోదం తెలుపుతూ యువతను విస్మరించడం సరికాదని, జెన్-జీ ఉద్యమానికి ఆంధ్రలో స్పందన కరువైపోవడం శోచనీయమన్నారు. నాటి ఆంధ్రప్రదేశ్ వామపక్ష, దళిత ఉద్యమాలకు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య,బిపి మండల్ ట్రస్ట్ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు,ప్రముఖ రైతు ఉద్యమ నేత, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వర రావు,విశ్రాంత ఐఏఎస్ అధికారి జి ఎస్ ఆర్ కె ఆర్ విజయ్ కుమార్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ కార్యదర్శి భాను, ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు నాసర్ జీ, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యుగంధర్, వైయస్సార్సీపి విద్యార్థి విభాగ అధ్యక్షులు పి చైతన్య, జెన్ జీ యాక్టివిస్ట్ మేఘా రెడ్డి, ఎన్ ఆర్ ధారా తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం.. ఇంటింటా తెలుగుదేశం..

### నాలుగో వార్డు ఇంచార్జ్ శిలబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం...

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

నిడదవోలు నియోజకవర్గం, నిడదవోలు పట్టణంలోని బూత్ నంబర్ 32లో "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం.. ఇంటింటా తెలుగుదేశం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ఆదేశాల మేరకు, నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రతి కుటుంబానికి అందజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు ఇంచార్జ్ శిలబోయిన వెంకటరమణ, అమర్తి శ్రీనివాస్, ఎస్.కె. కరీం, దేవేల్ల శ్రీనివాస్, కారంకి నవీన్, ముప్పనబోయిన మణికంఠ తదితరులు పాల్గొన్నారు.




## ప్రకాశం పంతులుకి నివాళులర్పించిన పోలీస్ శాఖ

**అనకాపల్లి జయ జయహే**

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర కేసరి టంగుటూరు ప్రకాశం పంతులు 155 వ జయంతి వేడుకలు అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్ ఇన్చార్జి డిఎస్పి జి ఆర్ ఆర్ మోహన్ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్రాసులో సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో బ్రిటిష్ తుపాకీ ఎదుట తన గుండెను చూపి కాల్చండి రా కాల్చండి అని గర్జించిన వీర సింహం ప్రకాశం పంతులు ధైర్య సాహసాలు ఆనాడు చరిత్రలో నిలిచిపోయాయని ఆ సాహసమే ఆయనకు ఆంధ్ర కేసరి అని బిరుదును తెచ్చిపెట్టిందని వారు గుర్తు చేశారు నిజాయితీ సత్యం నైతిక విలువలతో కూడిన ఆయన జీవితం నేటి యువతకు ప్రజాప్రతినిధులకు మరియు ఉద్యోగస్వామ్యానికి దిశా నిర్దేశమని వారు పేర్కొన్నారు టంగుటూరు ప్రకాశం పంతులు చేసిన బాట లో పయనిస్తూ రాష్ట్రం మరియు దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఇంచార్జ్ డిఎస్పి మరియు కార్యాలయ అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు




## కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులర్ చేయాలి

**అనకాపల్లి జయ జయహే**

వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని దసరా వారి పోరాటానికి సెప్టెంబర్ నెల 6 తర్వాత సమ్మెకు సిద్ధమని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపునివ్వడం జరిగింది ఏళ్ల తరబడి ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖలో వివిధ కేటగిరీలో కాంట్రాక్టర్ ఉద్యోగుల పని చేస్తున్న స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ ఆఫీసర్లు క్యాడర్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆదివారం సిఐటియు కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశంలో జేఏసీ చైర్మన్ ఎస్ జయ డిమాండ్ చేశారు ఈ మేరకు రాష్ట్ర జేఏసీ పిలుపుల భాగంగా దసరా వారి పోరాటం నిర్వహిస్తామని ఈ నెల 24 నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి పెన్డౌన్ కార్యక్రమం చేపట్టి కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేస్తామని అనంతరం ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే సెప్టెంబర్ ఆరు తర్వాత సమ్మెకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు ఉద్యోగులు రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు 100% గ్రాస్ వేతనం ఇవ్వాలని విధి నిర్వహణలో మరణించిన కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని కాంట్రాక్టు ఉద్యోగులకు పిఎఫ్ కల్పించాలని జీతంతో కూడిన సెలవులు హెల్త్ కార్డులు సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు అలాగే సంవత్సరాల తరబడి కుటుంబాలకు దూరంగా పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ మరియు మ్యాచువల్ ట్రాన్స్ఫర్స్ అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు వి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న హామీని అమలు చేయాలని శాశ్వత ఉద్యోగాల్లో కాంట్రాక్టర్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని దేశంలో వివిధ రాష్ట్రాల్లో పంజాబ్ హర్యానా ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారని మన రాష్ట్రంలో కూడా కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులర్ చేయడం కోసం జగన్ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఐ రాజాబాబు జనరల్ సెక్రెటరీ బి జయ ట్రెజరర్ పి సురేష్ సందీప్ కుమార్ సౌజన్య మోహన్ తదితరులు పాల్గొన్నారు

# 2029లో కూడా మనదే విజయం






### బండారు సేవలు ప్రశంసనీయం

### మాడుగుల కార్యకర్తలతో చంద్రబాబు ఆత్మీయ సమావేశం

**మాడుగుల ఆగస్టు 23 జయ జయహే**

మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ సమావేశమయ్యారు. ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే పనితీరు ఎంతో బాగుందని ప్రశంసిస్తూ, నియోజకవర్గంలో పార్టీ కోసం కార్యకర్తలు చేస్తున్న కృషిని అభినందించారు. 2029 ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో డబ్బు బలం కంటే ప్రజాబలం, కార్యకర్తల కష్టం, ప్రజల నమ్మకమే విజయానికి ప్రధాన బలం కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తతో ఆప్యాయంగా ఫోటోలు దిగుతూ, వారిలో మరింత ఉత్సాహం నింపి, ప్రతి ఒక్కరినీ సంతోషపరిచిన చంద్రబాబు ఆత్మీయత కార్యకర్తలల్లో ఉత్సాహాన్ని నింపింది.

# ఇళ్ల పట్టాల కోసం గంటాకు వినతి



**విశాఖపట్నం, ఆగస్టు 23: (జయ జయహే)**

పీఎం పాలెం ఉస్మానియా ముస్లిం కాలనీలో నివాసముంటున్న 63 మందికి ఇళ్ల పట్టాలు కేటాయించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును లబ్ధిదారులు కోరారు. ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్ తో కలిసి ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయానికి ఆదివారం వచ్చిన అసోసియేషన్ ప్రతినిధులు గతంలో తాత్కాలికంగా రేకుల షెడ్లు నిర్మించుకున్న తాము ఇళ్ల పట్టాలు అందజేస్తే శాశ్వత ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేసుకుంటామన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేయగా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని గంటా హామీ ఇచ్చారు. రేకుల షెడ్ లోని ముస్లిం కమ్యూనిటీ హాల్ స్థానే స్లాబ్ నిర్మాణానికి జీవీఎంసీ నుంచి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రెహ్మాన్, కార్యదర్శి యూసఫ్ తదితరులు ఈమేరకు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

### కారుమూరు అరెస్టు
### కక్ష సాధింపు మాత్రమే: పెంద్ర వీరన్న

**నరసాపురం (జయ జయహే)**



రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ని అరెస్ట్ చేశారని. ఆ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు. స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్. ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న అన్నారు, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మద్యం సరఫరా, విక్రయాలు అన్నీ పారదర్శకంగా జరిగినప్పటికీ, లేని మద్యం కేసును సృష్టించి కేసులు నమోదు చేసి అక్రమంగా అరెస్టులు చేశారని ఆయన అన్నారు. అధికారం లేనప్పటికీ ప్రజల్లో ఉంటూ, ప్రజల కోసం నిలబడుతున్న కారుమూరి నాగేశ్వరరావు పట్ల ప్రజల్లో పెరుగుతున్న సానుభూతిని ఓర్వలేకనే ఈ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వీరన్న అన్నారు. ఇలాంటి ఎన్ని దుర్మార్గ అరెస్టులు నైనా ఎదుర్కొంటాం అని తెలియజేస్తూ, కారుమూరి నాగేశ్వరరావు కు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని. మీరు ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన కారుమూరి నాగేశ్వరరావు పై ప్రజల్లో ఉన్న అభిమానాలను ఎప్పటికీ తీయలేరని. కారుమూరి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని వీరన్న అన్నారు



### అమెరికాలో భారతీయ యువతికి
### దక్కిన గౌరవం

**విశాఖపట్నం (జయ జయహే)**

అమెరికా లో బేయిలర్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ టెక్సాస్ హోస్టన్ క్యాంపస్ లో వడ్లమూడి మేధా భారత సంతతికి చెందిన అత్యంత పిన్న వయసులో నాలుగు సంవత్సరాల న్యూరో సైన్స్ డిగ్రీ హానర్స్ పొందిన తర్వాత అక్కడ హాజరైన ప్రముఖ డాక్టర్ల సిబ్బంది చేత డాక్టర్ కోటు కు అర్హత పొందడం చాలా అరుదైన గుర్తింపు. ఈ గౌరవం దక్కడం పట్ల అక్కడ విచ్చేసిన ప్రముఖులు, వైద్య నిపుణులు, వక్తలు పారిశ్రామికవేత్తలు ప్రశంసలతో ముంచెత్తారు. రానున్న భవిష్యత్తులో భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయి కి తీసుకువెళ్లాలని ఆశభావం వ్యక్తం చేసారు .

# పేదలకు పట్టాలివ్వరు

### కార్పొరేట్లకు సహజ వనరుల లూటీ

**మాడుగుల ఆగస్టు 23 జయ జయహే**



ఊరలోవ కొండ గ్రానైట్ తవ్వకాల కోసం ప్రజాభిప్రాయ సేకరణ నోటీసు రద్దు చేయాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం డిమాండ్ చేసారు. ఆదివారం సాయంత్రం అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం వి. జె. పురం గ్రామం ఊరలోవ కొండ ప్రాంతంలో 25 ఎకరాల్లో గ్రానైట్ క్వారీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రానైట్ క్వారీల తవ్వకాలకు సెప్టెంబరు నెల 10న ప్రజాభిప్రాయసేకరణ నోటీసు కాలుష్య నియంత్రణ మండలివ్వటం దుర్మార్గమన్నారు. కేవలం 80 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కోట్లాది రూపాయల సహజ వనరులను కొల్లగొట్టేందుకు కార్పొరేట్ శక్తులకు కూటమి ప్రభుత్వం అనుమతులు ఇవ్వటం చట్ట వ్యతిరేకమన్నారు. ఈ ప్రాంతంలో తరతరాలుగా పేదలు జీడి, మామిడి, సరుగుడు లాంటి పంటలు పండించుకుంటూ జీవనం గడుపుతున్నారు. వీరికి ఎలాంటి ఆధారం లేదు. ఈ ప్రాంతంలో మైనింగ్ చేపట్టడం వల్ల పంటలు దెబ్బతిని జీవనాధారాన్ని కూడా నష్టపోతారన్నారు. నీటి కాలుష్యం అవుతుంది. భూగర్భ జలాలు ఎండిపోతాయనీ, అలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా గ్రానైట్ తవ్వకాలు చేపట్టడం ప్రజాధనాన్ని లూటీ చేయడమే అన్నారు.ఎన్నోసార్లు ప్రజలు మాకు పట్టాలు ఇవ్వాలని మొరపెట్టుకుంటే పట్టాలు ఇవ్వడం చేతకాని ప్రభుత్వానికి కార్పొరేట్ కంపెనీలకు లూటీ చేయదానికి వందల ఎకరాలుఅనుమతులు ఇవ్వడం సిగ్గుచేటు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంపద సృష్టిస్తానని చెప్పడం అంటే పేదల భూములను లాక్కోవడం అని ప్రశ్నించారు. బాక్సైట్,లాట్ రైట్, గ్రానైట్ లాంటి సంపదను కారు చౌకగా ధనవంతులకి ధారాదత్తం చేయడం కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను మానుకోవాలని హెచ్చరించారు. ఊరలోవ కొండ ప్రజాభిప్రాయసేకరణ నోటీసులు రద్దుచేసి కొమిరి, గుడ్డి బంద, కవగుంట, శ్రీరాంపురం, ఒమ్మలి జగన్నాధపురం, కృష్ణాపురం గ్రామ ప్రజలకు సాగు చేసుకున్న భూములకు పట్టాలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు, మాడుగుల మండల సిపిఎం పార్టీ నాయకులు ఇరట.నరసింహమూర్తి, భవాని తదితరులు పాల్గొన్నారు.



### సచివాలయాల వద్ద పోలీస్ స్టేషన్లో జాబితాలు ఏర్పాటు

**మాడుగుల ఆగస్టు 23 జయ జయహే**

గ్రామ పంచాయితీ ఎన్నికల లో భాగశీగా గ్రామ పంచాయితీ వార్డుల వారీగా జరుగు ఎన్నికలు గ్రామ పంచాయితీ పరిధిలో ఎక్కడ జరుగునన్నదీ నిర్ధారించుచూ, గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల జాబితా గ్రామ పంచాయితీ , సచివాలయము నోటీస్ బోర్డు నందు ప్రచురించినట్టు ఎండిఓకే అప్పారావు ఆదివారం తెలిపారు. ఈ జాబితాను ప్రతి ఒక్కరు క్షుణ్ణంగా పరిశీలించి, ఏమయినా అభ్యంతరం గానీ, సవరణ గానీ చేయాలనుకుంటే వెంటనే మీ పంచాయితీ అభివృద్ధి అధికారి కి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.



### మరిడిమాంబ ఘటాలు
### ఘనంగా ఊరేగింపు

**అనకాపల్లి జయ జయహే**

పట్టణంలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన కోట్ని వీధిలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగ మహోత్సవాలు భాగంగా ఆదివారం ఘటాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ ఊరేగింపు కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బీమరిశెట్టి రామ్కి ఈ ఊరేగింపు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ముందుగా అమ్మవారిని దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్ని వీధుల గుండా మహిళలు అధిక సంఖ్యలో నెత్తిపై ఘటాలు పెట్టుకొని ఘటాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రాల శ్రీనివాస్ 84వ వార్డు టిడిపి ఇన్చార్జి తలారి లక్ష్మీప్రసాద్ కోట్ని రామకృష్ణ చెట్టుపల్లి సత్యనారాయణ కుమార్ ఇళ్లపు పరమేశ్వరరావు కె సాయికుమార్ వడ్డాది వంశీ ఇంద్గబిల్లి కవితా రాణి కె అయ్యన్న దొర కే రాంబాబు కే కొండలరావు సన్యాసినాయుడు కే సూరిబాబు సాయి హరి మరియు కోట్ని వీధి పంచాయతీ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు ఈ ఊరేగింపు ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది




### ముగిసిన భారతీయ పోర్ట్ అండ్ డాక్ మజ్దూర్ మహాసంఘ్ కార్యవర్గ సమావేశం

**తమిళనాడు (జయ జయహే)**

భారతీయ పోర్ట్ మరియు డాక్ మజ్దూర్ మహాసంఘ్ మూడు రోజుల జాతీయ కార్యవర్గ సమావేశం తమిళనాడులోని తూత్తుకుడిలో 2026 ఆగస్టు 21, 22 మరియు 23 తేదీల్లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశంలో దేశంలోని వివిధ మేజర్ పోర్టుల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు మరియు వారి సంక్షేమానికి సంబంధించిన అనేక అంశాలపై జాతీయ కార్యవర్గం విస్తృతంగా చర్చించింది. మారుతున్న పోర్ట్ రంగంలో ఉద్యోగుల సేవా పరిస్థితులు, హక్కులు మరియు భవిష్యత్ ప్రయోజనాలపై కూడా చర్చ జరిగింది.ముఖ్యంగా, రాబోయే ద్వైపాక్షిక వేతన చర్చల కోసం రూపొందించాల్సిన చార్టర్ ఆఫ్ డిమాండ్స్ పై సవివరంగా చర్చించారు. పోర్ట్ ఉద్యోగుల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించేందుకు చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌లో చేర్చాల్సిన వివిధ డిమాండ్లు మరియు అంశాలను సమావేశం పరిశీలించింది. అలాగే, దేశంలోని వివిధ మేజర్ పోర్టుల్లో పనిచేస్తున్న పూల్ వర్కర్లు, కాంట్రాక్ట్ కార్మికులు మరియు అవుట్‌సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా విస్తృతంగా చర్చ జరిగింది. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారి హక్కులు మరియు మెరుగైన పని పరిస్థితులకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని జాతీయ కార్యవర్గం స్పష్టం చేసింది. ఈ జాతీయ కార్యవర్గ సమావేశంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు మరియు విశాఖపట్నం పోర్ట్ మరియు డాక్ మజ్దూర్ సంఘ్ జనరల్ సెక్రటరీ రొక్కం సురేష్ కుమార్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ మరియు విశాఖపట్నం పోర్ట్ మరియు డాక్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపి పట్నాయక్ పాల్గొన్నారు.

# గెలిచే అవకాశం ఉన్న ఏ సీటును జనసేన వదులుకోదు...!






**- సెప్టెంబర్ 2న అన్ని వార్డుల్లోనూ పవన్ జన్మదిన వేడుకలు నిర్వహించాలి**

**- స్థానిక ఎన్నికలకు ఇప్పటి నుంచే జనసేన సన్నద్ధం కావాలి**

**- పార్టీ శ్రేణులకు నగర అధ్యక్షులు వంశీకృష్ణ పిలుపు**

**విశాఖపట్నం, ఆగష్టు 23, జయ జయహే**

నగరంలోని ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేసి 100 శాతం విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని జనసేన నగర అధ్యక్షులు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రతి వార్డులో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివారం సీతంపేటలోని జనసేన పార్టీ నగర కార్యాలయంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ ఇన్‌చార్జిలు, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 2న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు, ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టి జనసేన పార్టీ ప్రజా సేవా కార్యక్రమాలకు మరింత బలం చేకూర్చాలని కోరారు. సెప్టెంబర్ 2న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ విశాఖపట్నం రానున్నారని, సెప్టెంబర్ 3న ఆయన అధ్యక్షతన ఉత్తర నియోజక వర్గ సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. జీవీఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల సన్నద్ధతలో నిమగ్నం కావాలని, నియోజకవర్గ ఇన్‌చార్జిలు మరింత బాధ్యతతో వ్యవహరించి, ప్రతి వార్డులో పార్టీ బలాలు, బలహీనతలను గుర్తించి సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. జీవీఎంసీ ఎన్నికల్లో 120 వార్డులకు తుది రూపు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కొత్త వార్డుల పరిధులు, స్థానిక పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, పార్టీకి ఉన్న బలాబలాలను సమగ్రంగా అంచనా వేసి ఎన్నికల వ్యూహాన్ని రూపొందిస్తామని తెలిపారు. "గెలిచే అవకాశం ఉన్న ఏ ఒక్క సీటును కూడా వదులుకోం. పవన్ కళ్యాణ్ సూచించిన విధంగా 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే మా లక్ష్యం" అని వంశీకృష్ణ శ్రీనివాస్ స్పష్టం చేశారు.



**సర్వే ఆధారంగా అభ్యర్థుల ఎంపిక...!**

ప్రతి వార్డులో పార్టీ పరిస్థితిపై సమగ్ర సర్వేలు నిర్వహించి నివేదికలు సేకరిస్తామని, అభ్యర్థుల ఎంపికలో వాటిని కీలకంగా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని మాత్రమే అభ్యర్థుల ఎంపికకు కొలమానంగా తీసుకోబోమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజాదరణ, క్షేత్రస్థాయి బలం, పార్టీ కోసం చేసిన కృషి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. మహిళలు, బీసీలకు లభించే రిజర్వేషన్లను దృష్టిలో ఉంచుకుని సామాజిక సమతుల్యతతో అభ్యర్థుల ఎంపిక చేపడతామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు.

**మేయర్ ఎన్నికపై ప్రత్యేక వ్యూహం**

ఈసారి మేయర్ ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల వ్యూహం మరింత కీలకమైందని వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. కొత్త వార్డుల పరిధులు, స్థానిక రాజకీయ సమీకరణాలు, పార్టీ బలాలను సమగ్రంగా అధ్యయనం చేసి పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో మరోసారి సమావేశమై ఎన్నికల వ్యూహంపై చర్చిస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ స్వయంగా అభ్యర్థుల కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షిస్తారని చెప్పారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, మాజీ ఎమ్మెల్యే ఎస్.కె. రెహమాన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ లు పసుపులేటి ఉషాకిరణ్, పంచకర్ల సందీప్, అంగ దుర్గా ప్రశాంతి, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర , జిల్లా, వార్డు లో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ తదితరులు, వార్డు అధ్యక్షులు, పార్టీ నాయకులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ

**విశాఖపట్నం, ఆగష్టు 23, జయ జయహే**



ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ కార్యక్రమం విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించబడుతుంది. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పోలవరం, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు 8688400499 ఫోన్ నంబర్ ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా అంతరాయాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కొత్త కనెక్షన్ల జారీలో జాప్యం, సరఫరా పునరుద్ధరణలో ఆలస్యం, ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, రూఫ్‌టాప్ సోలార్ వంటి వివిధ సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకురావచ్చు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 12 జిల్లాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.



# బిజెపి సీనియర్ కార్యకర్త ముర్రు మృతి

**మాడుగుల ఆగస్టు 23 జయ జయహే**

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ కార్యకర్త ముర్రు చినబాబు(79)ఆదివారం మృతి చెందారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు సిన్సియర్ కార్యకర్తగా పార్టీకి సేవలు అందిస్తున్న ఆయన ఆకస్మికంగా మృతి చెందడం పార్టీకి తీరని లోటని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుట్టా గంగయ్య అన్నారు. ఈ సందర్భంగా అతనీ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే పార్టీ మండలం అధ్యక్షులు పాతాళం బాలకృష్ణ , నాయకులు శివాజి రాజు , కొల్లి లక్ష్మి , ఏరికినాయుడు , వెంకటరమణ శివాజీ తదితరులు కూడా చిన్నబాబు అభివృద్ధికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు

# మృతుని కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సాయం

**చోడవరం ఆగస్టు 23 జయ జయహే**



చోడవరం మండలం రాజుపురాజుపేట గ్రామానికి చెందిన ఆడారి గణేష్ ఇటీవల వైజాగ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గణేష్( అందుడు ) తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో, పార్టీ తరఫున బాధిత కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు చేతుల మీదుగా ఆదివారం 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని గణేష్ భార్యకి చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, చిన్న సూర్య నారాయణ , బూత్ కన్వీనర్ దర్గా బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

**మాడుగుల ఆగస్టు 23 జయ జయహే**


మాడుగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో సాధించిన విజయాలు, శాస్త్రవేత్తల కృషి, యువతలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాల్సిన అవసరంపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. జయ మాట్లాడుతూ, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. చంద్రయాన్, మంగళయాన్ వంటి అంతరిక్ష ప్రయోగాలు భారత శాస్త్ర సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయని పేర్కొన్నారు. విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు, గ్రహాలు, ఉపగ్రహాలు, భారత అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# అబ్బురపరచిన ఛత్రపతి శివాజీ నాటకం

## నాటకాలతో చక్కటి సందేశాలన్న రాంబాబు







**విశాఖపట్నం, ఆగష్టు 23, జయ జయహే**

నాటకాల ద్వారా ఎన్నో చక్కటి సందేశాలను అందిస్తూ ఎంతో మంది ప్రజలను ప్రభావితం చేయడం అభినందనీయమని కొమ్మారెడ్డి రాంబాబు అన్నారు. 40 సంవత్సరాల నిర్విరామ కళా కృషికి ప్రతీకగా ప్రతిష్టాత్మకంగా మద్దిలపాలెం కళాభారతి నిర్వహిస్తున్న ఆరు రోజుల సంగీత, నృత్య అండ్ నాటక ఉత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గొప్ప చరిత్ర కలిగిన శివాజీ మహారాజ్ నాటకాన్ని కళాభారతి వారు ఏర్పాటు చేసి విశాఖ వాసులందరికీ చక్కటి అవకాశం కల్పించినందుకు అభినందించారు. ఇలాంటి కార్యక్రమానికి తమ వంతుగా ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అతిథులుగా హాజరైన డా.సాంబశివరావు, డా. కుమార్ రాజా ,డా.నరేష్ కుమార్ తదితరులు మాట్లాడుతూ కళా భారతి వచ్చినందున విశాఖ కళలకి కేంద్రమై... సిటీ ఆఫ్ కల్చరల్ అనే నామం సార్థకత అయిందని కొనియాడారు. కళాభారతి అధ్యక్షులు ఎంఎసఎన్ రాజు, కార్యదర్శి రామదాస డాక్టర్ రాంబాబు, కోశాధికారి పైడా కృష్ణ ప్రసాద్, ట్రస్టీ రామ్ గోపాల్, తదితరులంతా ముఖ్య అతిధులతో కలసి జ్యోతి ప్రకాశనం చేసి శుభారంభం చేశారు. అనంతరం సంస్కార భారతి ఏపీ, శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ వారిచే 'జయహో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ" చారిత్రక నాటకాన్ని 60 మంది కళాకారులతో వైభవంగా కళ్ళకు కట్టిన సన్నివేశాలతో ప్రదర్శించి ప్రేక్షకుల హర్షధ్వానాలను అందుకున్నారు. శివాజీ ధీరత్వము, హిందూ మత ధర్మ పరిరక్షణకు శివాజీ చేసిన కృషి, చిన్నప్పటి నుంచి సన్మార్గంలోనే నడిచి సత్ప్రవర్తనతో ప్రజల క్షేమం కోసమే పని చేస్తూ రాజ్యం పరిపాలించిన మహా చక్రవర్తి శివాజీ మహారాజ్. భారీ సెట్టింగ్లతో ఎలఈడి ద్వారా అనేక దృశ్యాలను ప్రదర్శిస్తూ శివాజీ నాటకం మహోన్నతంగా ప్రదర్శించారు. చివరిగా కార్యదర్శి డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ నేడు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన లక్షల ఖర్చుతో కూడినదని అయినను మన విశాఖపట్న వాసులకు ఈ మహా గొప్ప నాటకాన్ని చూపించాలని ఖర్చుకు వెనకాడకుండా ఈ నాటకం ఏర్పాటు చేశామని అధికంగా వచ్చిన ప్రేక్షక మహాశయులకు, నేటి ఈ నాటక ప్రయోక్త కే రాంబాబు , చైర్మన్ కోపరేటివ్ బ్యాంక్ కనకమహాలక్ష్మి కోపరేటివ్ బ్యాంక్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ రేపు మూడవ రోజున గొప్ప హిందుస్తానీ జుగల్బంది బంది కార్యక్రమం ఉంటుందని అందులో గాత్రంం సరోద్, చాలా ప్రత్యేకత కలిగిన కార్యక్రమం అని, ఈ రెండు రోజులు వచ్చినట్టే రేపు కూడా అధికంగా వచ్చి జుగలబంది విని ఆనందించి ప్రోత్సహించి ప్రసాదాలు తీసుకుని వెళ్లాలని కోరారు.

For a pure tomorrow.. జయజయహే



రాత్రి పూట జుట్టుకు నూనె పెడితే

# ఏం జరుగుతుందంటే..?

జుట్టుకు నూనె పెట్టేవారి సంఖ్య చాలా తక్కువ. జుట్టు విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జుట్టు ఆరోగ్యంగా, పొడుగ్గా, ఒత్తుగా పెరగాలంటే అంత ఈజీగా కాదు. ముఖ్యంగా జుట్టుకు పెట్టే ఆయిల్ విషయంలో మరింత కేర్ అవసరం. జుట్టు పెరగడానికి ఆయిల్ చక్కగా ఉపయోగ పడుతుంది. జుట్టు ఆరోగ్యంగా ఉంచడంలో నూనె ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఆడ, మగ ప్రతీ ఒక్కరూ జుట్టుకు నూనె ఖచ్చితంగా పెట్టాలి. చాలా మంది రాత్రి పూట హెయిర్‌కి ఆయిల్ అప్లై చేస్తూ ఉంటారు. నిజానికి రాత్రి పూట ఆయిల్ పెట్టడం చాలా మంచిదని నిపుణులు కూడా చెబుతూ ఉంటారు. మరి రాత్రి పూట జుట్టుకు ఆయిల్ పెట్టడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**సిల్కీగా ఉంటుంది:**

రాత్రి పూట హెయిర్ పెట్టడం వల్ల జుట్టుకు మంచి పోషణ అందుతుంది. దీంతో మీ జుట్టు మెరుపుతో ఉంటుంది. జుట్టుకు నూనె పెట్టి కాసేపు నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఆయిల్ పెట్టి వెంటనే పడుకోకూడదు. మీరు పడుకునే ఓ రెండు గంటల ముందు ఆయిల్ పెట్టండి. ఇలా చేయడం వల్ల తల దిండుకు ఆయిల్ అంటుకోకుండా ఉంటుంది.

**పొడిబారకుండా హైడ్రేట్‌గా ఉంటుంది:**

చర్మం మాత్రమే కాదు.. జుట్టు కూడా పొడిబారుతుంది. జుట్టుకు కూడా మంచి పోషణ అందించడం చాలా అవసరం. కాబట్టి రాత్రి పూట ఆయిల్ పెట్టడం కుదుళ్లకు పోషణ అంది పొడిబారే సమస్య తగ్గుతుంది. దీని వల్ల జుట్టు మెత్తగా, మెరుస్తూ ఉంటుంది. జుట్టుకు తెగిపోకుండా ఉంటుంది.

**జుట్టు పెరుగుతుంది:**

రాత్రి పూట జుట్టుకు ఆయిల్ పెట్టడం వల్ల బాగా పెరుగుతుంది. కేవలం కుదుళ్లకే కాకుండా చివర్లకు కూడా అప్లై చేయాలి. ఇలా చేయడం చివర్లు చిట్లడం, జుట్టు విరిగిపోవడం తగ్గుతుంది. రాత్రంతా కుదుళ్లకు మంచి పోషణ అందుతుంది. దీంతో కుదుళ్లు బలంగా, దృఢంగా తయారవుతాయి.

**గోరు వెచ్చటి నూనె:**

రాత్రి పూట మీరు ఆయిల్ పెట్టాలి అనుకుంటే.. డబుల్ బాయిలింగ్ పద్ధతిలో మీరు ఏ ఆయిల్ పెట్టుకుంటారో దాన్ని వేడి చేసి.. దానికి విటమిన్ ఇ క్యాప్సూల్స్ పట్టించి రాస్తే.. మంచి రిజల్ట్ ఉంటుంది. ఇది కుదరకపోతే సాధారణ నూనె అయినా రాసుకోవచ్చు.

# అతిగా తింటున్నారా..?

## ఇలా చెక్ పెట్టండి

**ఆకలి లేకపోయినా బోర్‌గా ఉందనో, ఒంటరితనంతోనో, ఒత్తిడితోనో కొందరు అతిగా తినేస్తుంటారు. దీంతో శరీరంలో కేలరీలు ఎక్కువయి బరువు పెరుగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే ఇలా ఎక్కువ తినడాన్ని తగ్గించుకునేందుకు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అనుసరించేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి. అవేమిటంటే...**



- ఒత్తిడిని తగ్గించే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ తినకుండా ఉండేలా ఇతర అలవాట్ల వైపు అంటే వాకింగ్, వ్యాయామాలు చేయడం, పుస్తకాలు చదవడం, స్నేహితులకు ఫోను చేసి మాట్లాడడం వంటి వాటిని చేయాలి. ఇలా చేస్తే ఒత్తిడి వల్ల అతిగా తినే అలవాటు తగ్గుతుంది.
- బోరుగానో, ఒత్తిడిగానో ఉన్నప్పుడు ఖాళీగా కూర్చోకుండా ఏదో ఒక పని పెట్టుకుంటే తిండి మీద ధ్యాస పోదు.
- జంక్ ఫుడ్ అనారోగ్యకరం. అందుకే వాటిని ఇంట్లో అందుబాటులో ఉ ఒడనివ్వద్దు. బిస్కట్లు, చిప్స్ వంటివి తినకుండా ఆరోగ్యకరమైన పదార్థాలను ఇంట్లో వండుకుని తింటే శరీరానికి మంచిది. ఇలా మీకు కావలసినవి మీరే వండుకోవడం వల్ల టైమ్ హాయిగా గడిచిపోతుంది. తోచకపోవడంగాని, ఒంటరితనం వంటివి మీ దరిచేరవు.
- రోజూ ఏడెనిమిది గంటల పాటు తప్పనిసరిగా నిద్ర పోవాలి. నిద్ర లేమి వల్ల కూడా ఆకలి ఎక్కువవుతుంది. ఏదో ఒకటి తినాలనే క్రేవింగ్ పెరుగుతుంది. స్లీపింగ్ టైమింగ్స్ కచ్చితంగా పాటించాలి. నిద్ర ఆలస్యంగా పోవడం వల్ల డిన్నర్ తర్వాత ఏదో ఒక చిరుతిళ్లు తింటుంటాం. అది మంచిది కాదు. అందుకే తొందరగా పడుకోవడం శరీరానికి చాలా మంచిది.
- ఆరోగ్యకరమైన స్నాక్స్ ను ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి. పండ్లు, నట్స్, గింజలు, కాయగూరలు, చిరుధాన్యాల వంటివి దగ్గర పెట్టుకోవాలి.
- మీ ఆహారపు అలవాట్లను గమనించుకుంటుండాలి. ఆకలిని బట్టి ఆహారాన్ని తీసుకోవాలి. ఆకలి అనిపించనపుడు తినకుండా ఉండడం మంచిది. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల వల్ల శరీరం ఫిట్ గా ఉంటుంది.

# శ్రీ కాణిపాక గణపతి నవరాత్రి మహోత్సవాలకు రాట ముహూర్తం



**నిడదవోలు జయ జయహే :**

ప్రతినిధిశ్రీ కాణిపాక గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం నిడదవోలు పట్టణంలోని ఏకలవ్య కాలనీ 28వ వార్డు, దిబ్బకింద భగత్‌సింగ్ రోడ్డులో రాట ముహూర్త కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో దత్త పీఠాధిపతి సురేష్ శాస్త్రి, సుబ్బారాయుడు, ముదునూరి వెంకట కిషోర్ రాజు, రంగా వెంకటేశ్వర, అరిగెల ప్రదీప్, బండి సత్యనారాయణ, ముదునూరి వెంకట విజయరామరాజు, ముసునని రాంబాబు, కడియం నాగబాబు మణి, చల్లబోయిన నాగేంద్ర కుమార్, డి.వి. సాయి, నీలం రామారావు గణేష్, మీసాల గణేష్ కుమార్, అవిడి కోటేశ్వరరావు (కోటి), సుధీర్ వర్మ, వంశీ, ద్వారపూడి రాజు, గుడ్ల గోవిందు మోక్ష, జుత్తిగ పవన్, సూరిబాబు, కుడిపూడి నరేష్, వాసంశెట్టి తులసి, బాలాజీ, లాయర్ బ్రదర్స్, గంటా గిరి, బండి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన భక్తులు, ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులకు చత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ, నిడదవోలు తరపున పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

కూటమి ప్రభుత్వ విజయాలపై

# ఇంటింటి ప్రచారం

**అచ్యుతాపురం, ఆగస్టు 23, జయ జయహే:**

ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు అధ్యక్షతన అచ్యుతాపురం మండలం మడుతూరు గ్రామంలో ఆదివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీ వేణి, జనసేన పార్టీ నాయకులు పిల్ల వరలక్ష్మి, సాయి అప్పారావు, నాయుడు, చిన్ని బంటు, గౌరీ శంకర్, రమణ సత్తా రాజు, ప్రేమ్ కుమార్, దిలీప్, బల్ల పవన్ కుమార్ రెండు సంవత్సరాలు పాలనలో సాధించిన విజయాలపై ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు.





# గ్రామ శాఖ విస్తృతస్థాయి సమావేశం

**మునగపాక, ఆగస్టు 23, జయ జయహే:**

మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాడి శివ అధ్యక్షతన మునగపాక గ్రామ శాఖ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రగడ నాగేశ్వరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ మీద ఎన్ని మచ్చులేసిన అవి మాకు తాకవని ఎందుకంటే మేము మచ్చలేని నాయకులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో పనిచేస్తున్నాము అని, వైసిపి నాయకులకు గుర్తు చేశారు. పెంటకోట విజయ మాట్లాడుతూ మునగపాక పంచాయతీ చరిత్రలో ఎంపీటీసీలు గానీ, సర్పంచులు గాని తెలుగుదేశం పార్టీ మీద గెలిచిన చరిత్రలు చాలా తక్కువ అని పేర్కొన్నారు. స్టేట్ నాయకులు కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ మునగపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుంచి సర్పంచులు ఎంపీటీసీలు గెలిపించి తెలుగుదేశం పార్టీకి కానుకగా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, ఎక్స్ ఎంపీటీసీ సూరిశెట్టి ఆదిలక్ష్మి, పిఎసిఎస్ అధ్యక్షులు వెల్లూరు నూక నరసింహారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సొసైటీ అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డి రమేష్, కాండ్రేగుల భాగ్యరాజు, ఆడారి లక్ష్మణరావు, వేగి దేవత నాయుడు, బుద్ధ వెంకటి, ఆడారి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఖర్చు తగ్గించినా ఆదానే

**సంపాదించిన దాంట్లో ఎంతోకొంత పొదుపు చేయాలని ప్రతి ఒక్కరూ అనుకుంటారు. అందుకు తగిన ప్రణాళికలు కూడా సిద్ధం చేసుకుంటారు. అయితే, నెలాఖరు వచ్చేసరికి అంచనాలన్నీ తలకిందులవుతాయి. పోపులపెట్టెలో కూడబెట్టిన చిల్లర కూడా వెతుక్కోవాల్సి వస్తుంది. ఈ పరిస్థితి తలెత్తొద్దు అంటే.. ఖర్చులను నియంత్రించడం ఒక్కటే మార్గం. ఖర్చులు తగ్గించడం కూడా సంపాదనే!**

ముందుగా పక్కాగా ఉండే పద్దులు ఏమిటో లిస్ట్ చేసుకోవాలి. ఇంటి అద్దె, పిల్లల స్కూలు ఫీజు, పాలు, వెచ్చాలు, కరెంటుబిల్లు, ఫోన్ రీచార్జ్‌లు ఇలా నెలవారీ ఖర్చులు ఎంతో అంచనాకు రావాలి. వీటిలో తగ్గింపులు కుదరవు. ముందుగా వీటికి కేటాయించిన సొమ్మును వేతనం నుంచి పక్కన పెట్టాలి.

కూరగాయల దగ్గర బేషుగ్గా బేరమాడొచ్చు. ఏ పూటకు ఆ పూట కాయగూరలు తెచ్చుకుంటే.. లెక్కాపత్రం ఉండదు. సమయం కూడా వృథా! అలాకాకుండా వారానికి ఒకసారి రైతుబజార్‌కో, అంగడికో వెళ్తే కాస్త తక్కువ ధరకు కాయగూరలు దొరుకుతాయి. ఎక్కువ మొత్తంలో తీసుకుంటాం కాబట్టి, డిమాండ్ చేసి మరీ ధరలు తగ్గించమనొచ్చు. కొసరు కూడా కొల్లగొట్టొచ్చు.

ప్రతి నెలా ఒకే బడ్జెట్ సూత్రాలు పాటిస్తానంటే కుదరదు. ఒక నెల పాపాయి పుట్టిన రోజు ఉండొచ్చు. మరోనెల అబ్బాయి ఇష్టపడే స్టార్ హీరో సినిమా విడుదల కావొచ్చు. వాటిని దృష్టిలో ఉంచుకొని నిధుల కేటాయింపు జరపాలి. బయటి ఫంక్షన్లు ఉంటే.. దగ్గరి బంధువులు అయితే తప్ప వెళ్లొద్దు.

పిల్లల పుట్టినరోజు వేడుకలు ప్రతి ఏడాదీ ఘనంగా నిర్వహించాల్సిన అవసరం లేదు. కొత్త దుస్తులు కొనిచ్చి, స్కూల్‌లో చాక్లెట్లు పంచడం వరకే పరమితం చేయండి. బంధుగణాన్నంతా పిలిచి వేడుక చేస్తే.. ఖర్చులు తడిసి మోపెడవుతాయి.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com